
రత్నాపణము

(అనిబద్ధకావ్యసంపుటము)



గ్రంథకర్త:

వెనుఃపర్తి వెంకటరత్నము.

అంకితము

నిరాడంబరుండైన

తండ్రి గారికి.

పరిచయము

ఇందు సంకలింపబడ్డ అనిఁబద్ధకావ్యములు సుమారు ౫, ౬ సంవత్సరముల ప్రాయము గలవి. వీనిలో కొన్ని సాహితి, శారద, భారతి, సుజాత, ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక మొదలగువానిలోఁ బ్రకటింపఁబడినవి. ఆయాపత్రికాధిపతులకుఁ గృతజ్ఞుడను.

రత్నపరీక్షయం దారితేరిన భావుకుల కీకావ్యాలలో నేదేని రమణీయమైన దొక్కటి కనఁబడినా, నేను ధన్యుఁడను.

సారస్వతకుటీరం: తెనాలి,
౧౮-౨-౧౯౩౦.

పెనుమర్తి
వెంకటరత్నము.

కవిజీవిత సంగ్రహము

Great geniuses have the shortest biographies Their cousins can tell you nothing about them. They live in their works and - so their house and street-life is trivial and commonplace.'

R. W. Emerson.

ఎమర్సను పండితునియొక్క వాక్యములు శ్రీ వెంకటరత్నముగారి కెల్లవిధముల వర్తించును. చిఱుతప్రాయముననే, మహోన్నతభావములు, శైలికలిగిన కవిత్వమును తెనుఁగున రచించి, ప్రసిద్ధికెక్కి, క్షయవ్యాధిపీడితుఁడై, ఇరవైమూఁడువత్సరములు నిండకమునుపే మృతినొందిన శ్రీ వెంకటరత్నము గారు చిరస్మరణీయులు.

జననము: 11-12-1907. మరణము: 4-8-1930.

జన్మభూమి తెనాలిదగ్గర పొత్తుమఱ్ఱు అగ్రహారము. పదిహేనుసంవత్సరముల ప్రాయమునుండి స్వంతముగ సారస్వతమున కృషిసలిపి, మనోహరమైన కవిత్వము వ్రాయఁ దొడంగిరి. సంస్కృతమున 'ఉభయభాషా ప్రవీణ' చదువుచు, పరలోకమున కేగిరి. 'భామహుఁడు' 'కన్నడవాఙ్మయములోని యాంధ్రకవులు' మొదలైన వ్యాసములను గూడ రచించెను. ఆయనస్మృతిచిహ్నముగ నుండిన నాలుగేండ్లకుమారుఁడుకూడ, ఆయన మరణించిన నాల్గుదినములకు పరలోకమున కేగెను.

మనవి

సోదరుని మరణానంతర మీగ్రంథమును ప్రకటింప నెంతయో ప్రయత్నించితిని. నాప్రయత్న మీనాఁటికి సిద్ధించినది. తన ప్రియమిత్రుఁడైన ప్రభల రామబ్రహ్మానందము క్షయవ్యాధిచే మరణించు టెఱింగినవాఁడై, తానుగూడ మిత్రునివలె మరణించుట నిశ్చయ మని తలంచి కవి, తనయీారత్నాపణ మను ఖండకావ్యసంపుటమున కొక పరిచయమును వ్రాసెను. సోదరుని కవితాప్రాగల్భ్యముఁ గూర్చి కవిపండితులగు నాంధ్రులకు విదితమే. ఈయమూల్యగ్రంథమునకు, పీఠిక వ్రాయించకుండ ప్రకటించుటాశ్చర్యముగ నుండిన, నుండవచ్చును. పీఠికారచయితలు గ్రంథమందు లేని ఔన్నత్యమును గ్రంథమున కాపాదించి, పొగడుట సహజమైనది. దీనివలన గ్రంథకర్త కదివఱకున్న పేరుకూడ నశించుచున్నది. సహృదయులు ఈగ్రంథమును మొదటనుండి తుదివఱకును చదివి, యిందేవైన నమూల్యభావము లున్న గ్రహింపవేఁడుకోలు.

సోదరునియందలి ప్రేమతో నీఖండకావ్యములనుకూర్చిన విశ్వనాథ సత్యనారాయణగారికి సానమస్కారములు.

ఆధునికసారస్వతమున కనేకవిధముల నధికప్రోత్సాహ మొసంగుచున్న శ్రీ విశ్వదాత, దేశోద్ధారక, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ఈగ్రంథమును ప్రకటించినందులకు, నేను వారి కనేకవందనము లర్పించుచున్నాను.

రామలింగేశ్వరపేట,
తెనాలి.
25-6-34.

ఇట్లు:
పెనుమర్తి
కామేశ్వరరావు.

పీ ఠి క

ఏ యనూహ్యక్షణంబుల నెందుచేత
నాఁటినాఁడవో యీతీవ, నాఁటునాఁడు
కొలఁదికొలఁదిగ నీరంబుఁ జిలుకరించి
పెంచుకొంటిని దీని దీవించు దేవ!

నాహృదయహారి ముకుళసంతతులు పుట్టి
ప్రాచియును బూవకున్న వీప్రొద్దుపొడుపు
వేళ, సౌరభ్య మంతగా వెలయ దైన
వానిమీఁద నాప్రేమ యపార మగును!

ఈ కొమరుపూలఁ జిదిమి నశింపఁజేయ
నాకు మన సొప్పదయ్యా! నీనవ్య లలిత
కంఠసీమ నలంకారకలన నుంచి
ధన్యుఁడ నయేదుపో జీవితంబునందు.

సౌరభములేని పూల నొసంగె దేల?
యని కసరికొట్టెదవయేని యదియె నాకు
మోదకారణ మగును, నీ ముగ్ధవాణి
నవనవానందరసనిధానమవు నీవు!

ముందుగతి ౧

గడచిపోయిన కాలమే కర్జ మంద్రు
కష్టమో సౌఖ్యమో చవి గాంచుకతన
ఆ భవిష్యన్ని లీన రాహస్యగర్భ
మెంత బీభత్సమో యెవం డెఱింగినాఁడు ?

గడచిపోయిన దుఃఖమే యెడరు వేచు
కొన్న సౌఖ్యంబుకంటె సుఖోన్నతంబు,
మఱచిపొమ్ము ! హృదంచలస్ఫురిత మైన
ఆ భవిష్యదాగామి సౌఖ్యప్రసక్తి.

స్వేచ్ఛ

పంజరంబున బంధింపఁబడిన శుకికి
యెగురవలె ననుకోరికయే ఘనంబు!
కాలుసేతులు సంకెళ్ల కట్టఁబడిన
జీవి కెప్పుడు స్వేచ్ఛయే భావగమ్య.

బంధనంబులు వీడి స్వచ్ఛందలీల
నెంత నభిలాషపడుచుంటి నంత కంత
శృంఖలములు తమంత నాచేతుల బడి
కదలనీయవు యిం కేమి గలదు నాకు!

జీవితానందమందు స్వేచ్ఛావిహార
మందుకొనలేని మూకశుకాంగనవలె,
నా హృదయ మిప్డు కశ్మలమోహిత మయి
రుద్ధగీతవిపంచి నేసుకొన జూచు.

సప్తమాశ్వాసము 3

ఒక మనఃక్షోభ మొదఁద సముత్థ మైన
కాల మెటు నిర్గమింపునో, కలుషిత మయి
అనెడు చింత నిద్రయ రాక యక్షియుగళి
తెరచుకొని శూన్యవీధుల తిరిగి వత్తు.

కష్టములును సౌఖ్యంబు లొక్కటిగ జూచి
అంతరంగము నింపుకొన్నట్టి కాల
నిబిడగహ్వర తామసాన్వితము లైన
భావములు నాకు భయము నుత్పత్తిసేయు.

ఎట్టులో నోర్చుకొను మది యేమి లెక్క!
ఆ హృదయబాధ శమియించినట్టె యుండి,
ఏతరంగమొ వచ్చి తటాతిభూమి
నడుగుజాడల హరియించి గడగి చనును.

కాలచక్రభయంపు చంక్రమణములను
యిట్టిబాధలు వేనవే లింక గలవు
అవి జననపాతమాత్రజీవాంబువీచి
లోలములు చింత తక్కు ముల్లోలహృదయ!

ఆ మహోదధిలోఁ బడి చీమయంత
గూడ చింతయు లేక నికుంజపాళి

నవ్యయానందరసము నోలాడికొనుచు
శిశువు వోలె నుంటివి దయాసింధుమూర్తి !

ఎన్ని జన్మంబు లేగెనో, యెన్ని నచ్చు
నో యెఱుంగను ! దుఃఖవినోది నైన
పరమపరముని సత్కృపాంతరమునందు
బ్రతికియుంటిని చలనసంతతులు లేక.

కనుల ఱెప్పలు వాల్చి నొక్కపరి మూసి
తెఱచినంత సృష్టియు లయం బరసికొందు.

* * * *

కాల మిట్టుల తిరుగు దుఃఖములు నచ్చు
పోవు జీవిత చక్రము క్రుంగిపోవు !
ప్రణయ రోచిస్మృతీ మనః పద్మభాగ
సౌరభంబు లమ్లానదాస్యములు లేవు.

వర్ష ఋతువు ౪

ఈ కాలంబున కీనిదాఘము శమిం
చెన్ నతుకస్వామిదం
ప్రాకీలాగతపూత్కృతానిలము లో
జన్ వీచి, యుగ్రగీష్మమే
మాకున్ శాశ్వతమేము యంచు మదిన
భ్రాంతిన్ దిగన్నోస్సి న
న్నాకాలాంబుదలక్ష్మి ! నీకసుణ తే
రంజూచు సంతప్తులన్.

ఎచటనో విశ్వగర్భమం దిమిడియుండి
శాద్వలకిశోరములు వికాసములు చూపె,
నణఁగియుండిన ప్రణయరాహస్యస్వనము
ముగ్ధ తంత్రిఁ దనంతట మ్రోఁగఁజొచ్చె !

ఓయి జలదకుమార ! పోవోయి సాగ
రాధిపతికి నదీవియోగాధిబాధ
తెలిపి గరుణాంబు వర్షము గొలికి రమ్ము,
మంద్రగర్జల నూఁగడింపంగఁ బొమ్ము !

ప్రణయవతీకపోలముల
పై తళుకించెడు సన్ననవ్వసాం

పు నెచట దాచుకొంటివి స

భోవనసంచరదధ్వగా! క్షణ

క్షణము భవద్విలాసవిక

చం బగుమానసపుండరీకముం

దున జననాంతరప్రణయ

దుగ్ధము ద్రావుచు నుంటి ముగ్ధతన్

ఈ యనంతసృష్టిస్థితి నీయనంత
నవ్యలావణ్య మెంత మానసహరంబు
వత్సరమ్మున కొక క్రొత్తవన్నె నెచట
తెచ్చుకొందువు జలదవీథీశుభాంగి!

అనుతాపము ౫

ఈపరిణామమగు నిలయము
హానాతి నోర్చు నా యజ్ఞానము
నాపథ ముద్ధు మారినది
నాదగు చెలిమి కావ్యసూత్రమా
లాపతనంబు క్రొత్తనిధి
లేక దోషాంతకాలము నీనిర్మిత్రమున
తా పరమాత్మ! నీకృప
దా! జగదాత్మ! నీదయసేయుమా!.

అగును చరాచరంబు లను
దంతగంధం క్రమమును స్థలమున
ధ్యాగుడను నిర్ణయము
ధనంబున నాశమ్ము మునుపునాత్మ కేల
గంగలదా? యన్నివాగములు
కట్టునా? ఏమగునో యమృతమురా?
జగదధినాథ నీవలన గా
సంగితి, అంగము నాసుభాగ్యమే.

నాయన్నార్పము నీ వెలుగగుచున మనో
నాథా! విలోకింపుమీ

వాయత్తంబయి నీ వొసంగిన మహా
యఃప్రేమ వ్యర్థించుచున్
పోయెన్ వీడు, దినాంతకాలసజలాం
భోదంబు గర్జించి న
న్నే యాధారము లేనిగహ్వరములం
దింకింప నుంకించునో!

హృదయనాథ! జీవితమధు విచ్చిపోయి
నన్ను మత్తునిగాఁగ పొనర్చినావు!
అప్పుడపు డిది జ్ఞప్తియం దరసికొనుచు
వెడఁగు నైపోయి కన్నీటఁ దడిసిపోదు.

వనప్రియ ౬

చెలువుగట్టిన నామ్రభూమిరుహమునందు
గూడుకట్టిన కోయిల కొన్నినాళ్లు
చిగురుసంజల మాధురుల్ చిందిచింట
రసతరంగడోలావిహారములు చేసె.

ఆ మధుమనోజ్ఞకిసలయశ్యామమౌళి
పాడినపికంబు పంచమస్వరగతిలోన
సృష్టిలోని మహాదుఃఖచిత్రములు మండి
చల్లపడిపోవు నంబువర్షమునపోలె.

ఒక్క ప్రాతర్మరుత్తున నున్మిషించి
పికము జేరె విషాదగీతికలు కొన్ని,
వానిరూపాప్తములందు తద్గానమధువు
కొంచెమేనియు లేక శీర్ణించిపోయె.

కాలము క్రమించ కోయిలగాన యువతి
మిసమిసలు పోయె నామ్రభూమిజమునందు
వన్యజీవనమధురచైతన్యకళలు
వాడిపోయె నిదాఘపువేడిలోన.

మ్రోడుగానున్న మామిడిజాడ గాంచి
" ఇచట పికకన్య సుధలు స్రవించిపోయె

ఇచట మాధుర్యవాహిని లింకిపోయె'
అనుచు స్మరియించుకొనుచుండి రచటిజనములు.

శాంతనిశ్శబ్దశర్వరీచ్ఛాయయందు
వేణుగానము పాడు మందానిలుండు
కొంచె మచట కదలించి యూగించి పోవు,
నాదములు దాటి యున్న విషాదగీతి.

ఓమధుమనోజ్ఞ! నీగీతధామమందు
నిలువఁగానిమ్ము! నాచిన్ని తెలుఁగుపాట,
నీవు స్వేచ్ఛాస్రవంతివి, నిండి సాగి
గట్లు త్రెంచుకొంటివి మనోంగణమునందు!

నాకువలె నీకు దుఃఖబంధములు లేవు
నాకువలె నీకు బాహ్యచింతలును లేవు
సమధికానందరసరాజ్యరమవు నీవు
పాడుకొనుమమ్మ! కోయిలా! భావనమును!

త్రాశీపని ౭

నేను

ఈ సమున్నత తాళభూమిజమహావృక్ష
లే యుగాలనాటివో —— యిప్పు డివి
నిశ్చలాస్పందములైన నేత్రములను
తెఱచుచున్నవి యుగయుగంబుల నిద్ర.

జనన దేశమునుండి నిష్క్రమించి నేటి
పూర్వతాల్యము విస్మృతిని పొందనట్టి
జీవులో నేమొ ? గాలి వీచినను గాని
పలుకనేపల్కు — వీరహాప్రణయ సూత్రాలు !

ఈ యుగాంతరవీరు లెన్నెన్ని మాన్య
ఆశలను పెంచుకొనిరో దిగంతములను
ప్రాంకతేని శూన్యాలపై చరించి
యిట నిలంబడు శీతోష్ణములు సహించి.

శ్రావణస్మృతిర

ఎంత మాంధుర్యపరసీమ యీనిశీథి!
విరియపూచిన చంద్రికావీథులందు
సృష్టి, శాంతితశర్వరీ స్మితమనోజ్ఞ
పరమపరమునిమూర్తి లోపల శయించె!

అణువు మొదలు సమస్తభూతాంతరముల
కప్పురపువెన్నెల పిసాళికమ్మదనము
తావులూర నానందచింతాపిచలిత
విశ్వజీవనశాంతు లావిర్భవించె.

ఒకటిరెండు మొగిల్లు తద్వ్యోమరంగ
విహరణానందమునఁ బరువెత్తి పోవు
క్షీరసాగరకౌముదీపూరమందు
అమృతధాముఁడు మాధుకుంభములు కురిసె.

విరహవిహ్వలకామినీతరుణిమంబు
ఎంత వాడెరా! యీచంద్రికాంతరమున!
ఎంత ప్రణయామృతంబు వాహినులు కట్టి
ముంచుకొన్నదో సర్వభూములనుగూడ.

ఈదృశానేకభావోర్మికాదవీయ
మైన హృదయంపుతాపము మ్లాన మొంద
ఒక నిమేషము జీవవాయూద్గమాతి
భీషణాశ్రుతి నాకు విన్పింపలేదు!

యౌవనవసంతవీధుల సమ్మోహగీతు
లాలుకుకోయిలజోడ సన్నిలుపఁగోరు
నాకుగూడ నీవలెనె గానంబు జేయు
నాసపుట్టె నిట్టూర్పుల నణఁగిపోవు!

ఓయి శ్రావణజలద! పోవోయి నీవు
దారి నీ వేగు, నేల నాదైన్య మురళి,
ఒకట మ్రోగించుమని యందు వ్రురలిపోను
కన్ను గనలేను నాకు మేఘములు క్రమ్మ.

ఓమహానందమూర్తి! రసోగ్రమంబు
నీదుజీవనమాధురీస్వాదుఝరిలి,
నను పలుకరించపోకు గానంబు జేయు
నాస పుట్టె కన్నీటిలో యాలసిపోగ!

పాలకడలిలో తెలితరంగాలమీఁద
పాపసెజ్జాఁబడియుండిన బాలుఁడ నయి
ఎపుడు పాడితినో జగదీశ్వరుండు
కృతపునఃపునరాహూతవ్రతుఁడు గాఁగ!

చిన్ని తారక చూచి నీజీవభాగ్య
ఫల మని తలంచు నీనిశాభాగమందు
హృదయవిదళన సంస్మరణగీతములుగ
తొనుకఁజేయకు! పుణ్యమాయనుర మేఘ!

చీకటిమబ్బులు ౯

ఈ లేత వెన్నెల బాలచంద్రునికి
ప్రవిమలానంద నిర్ఝరతరంగస్ఫూర్తి,
ఈ తారకావళీ సూతసత్కీర్తి
శర్వరీదేవిస్వచ్ఛదరస్మితంబు,

ప్రవహించు సెలయేటి పాటలోని
వాయుకాముకునకు వాంఛాసిద్ధి
ఈ మహానందవాహినుల నోలాడి
సృష్టి పడుచుదనంబు చిందిపోయెడిని.

శ్లోకము ౧౦

అసారసాగరలోలోర్మి [illegible]
భానున [illegible] ప్రమాణమూ [illegible].
తాపికాగన [illegible] మందానిలములు [illegible]
[illegible] తాసంవమధుప్రులు [illegible].

కనులు [illegible] త్రాగుచును [illegible]
జానపదుండు స్వకీయసంసా[illegible]
అన్యాత్మ [illegible] సుమ [illegible]
చిగురుసగవ్రు [illegible].

పార్శ్వవీథివిహారలీల [illegible] చేసి [illegible]
ధనికుండును, జీర్ణకుటుంబ[illegible]ములు [illegible]
సత్పురుషటీరవాసియు [illegible]
ప్రేమపూర్ణము [illegible].

భావతంత్రి ౧౧

నదములోపః సవిత్రి లంఘిసాగనంగు
కాలపురుషుని తూలికాంకాగ నటునగా
విరిసిపోయెను శర్వరీసీమంతినా
యుగసహస్రమహాగతు లోనదిగ్గా !

ఉదయభానుని కిరణాలు నిహాన లేచి
పోయెను దిగంతసీమలు పుంగుగులగేను.
నన్ను తాకెలు వాల్చిన నన్ను లేదు
పులుగుపాటల మాధుర్యములు స్రవించె.

ఆ రసాలకిసాలసౌహార్దమును
త్రావి పోయినకాలకంఠకాననమున
కాలవైపర్యయప్రసంగములు చూచి
తనదు గీతిక తనలోనె దాచుకొనెను.

ఈ మహావిశ్వజీవనసంగ్రామమునను
కలికి దోబూచు లాంటి మాయలు ప్రోసగి
నన్ను వెంటాడు మధురగానములకొలది
గడచుచున్నది సుఖదుఃఖగతులు గూడ.

సముద్రమునకు నీటిబొట్టు ౧౨

ప్రాచీజృంభిత సాంధ్యరాగము ని
ష్పన్నంబులౌ కాంతిసా
మీచీన్యప్రభలందు హేమమగు స
మ్మిశ్రాంబుచ్ఛలో ర్త్రాంబుధి
వీచాంచల్యము లంద సంగతి యుగని
శ్రేణీప్రతిభాప్లవ స్థితా
పాచైతన్యమయు స్వరూపుఁడవు! భ్రా
స్వద్దివ్యరత్నాకరా!

తారావీథి ననంతమై మధురము
క్తావళ్లు లుద్బోధమై
వారి స్వచ్ఛభవత్ప్రదంబులు జనింపా
సంబంధ ఫేనాగ్రభే
తారకమ్ములు సొంపొందఁగ దిశాం
తవ్యగ్ర గంభీర ఘో
షారావమ్ముల నాట్యమూర్తివగు నీ
సౌందర్య మేమందురా!

ప్రళయఘనాఘనంబుల ర
వమ్మురజధ్వనులందు నాట్యము

వ్యలు పలికించునీవు జగ
మందలి ప్రేముడిచేత నేమి ఘో
షలు ఒనరించెదోయి ! యుగ
సంతతి నీదుగభీరగర్భ సీ
ధులం బడి నిద్ర నోయినది !
తొంగలిరెప్పల నోసరిల్లుచు౯.

మా రాజ్యంబులు మా పురావిభవస
ప్రాఙ్నిత్యధర్మశ్రీయుం
గారమ్ముల్ నశియించిపోయినవి ! రం
గన్నవ్యాలోలోర్మికా
భేరీనాదముల౯ ధ్వనించుచు సుహా
ఫేనస్మితా మ్మొల్కుచు౯
ఏరా ! సాగర ! యేల నవ్వెదవురా !
యీమూఢులం జూచుచు౯.

కౌనవము నెఱసంజలోని కుంకుమమునందు
జీవితాశాఫలంబులు చిదికిపోవ
కర్మయోధుల వీరరక్తములు పొంగి
సంస్మరింతును గడచిన సాంధ్యశోభ.

నా బహుళజన్మ సంక్రమణమ్ములందు
గడచిపోయిన యుగములగాథ లెల్ల
గాఢనిద్రాంతరాళ రంగములయందు
స్వప్నములువోలె వచ్చి యస్తంగమించు.

తెలుగునాటి మందమరుత్తు సోకినంత
హృదయనాళాంతరమ్ము లూహింపరాని
శతసహస్ర విద్యుద్దీప సంచయములు
వెలిగిపో వేయుదోగ్ర బలము నాకు !

పొరలుపొరలుగ మూసుకుపోయియున్న
హృదయపుటములు ఛేదించి యెదిగియున్న
బంధుర తమాలములు తలసై పెకల్చి
ఒకనిమేషము మధురవాయువులు తిరుగు !

ఊహ కందని యుగయుగ వ్యూహములను
దాటివచ్చిన వీరరక్తంపుటలలు
భూసభాంతరవీథుల గుసగుస మని
నా హృదయమందు జీవగానములు మ్రోగు!

ఆతిథ్యము ౧౪

ఆనిశాకాలశాంత శయ్యపైఁ బరుండి
సుఖమధుస్వప్నములు గనుచున్న నేను
నిశ్చలసరస్తరంగ నిర్నిద్రరవము
నాలకించి ద్వారముపాంత కరిగినాను.

సూక్ష్మగతి వచ్చి వడివడి సుళ్లు రేగి
జగము క్రమ్మిన ప్రబల ఝంఝామారుతమ్ము
నా కుటీరకవాటబంధన మెడల్చి
కన్నుగవలో పరాగమేఘములు గప్పె.

ఆసమయమందు సకలదిశాంతరాళ
విపుల తామసగహ్వరవీథులందు
నొకటి రెండుచుక్కలు మహాద్యోమవీథి
నుండియును లేకపోయిన నొక్క టయ్యొ !

వికృతహాసకరాళదంష్ట్రికలు మెఱయ
నీలకైశికకాళిమ మ్రోలగింప
ఒక్కయెడ విస్ఫులింగము లుమిసికొనుచు
తొంగిచూచుచున్నది దుఃఖదేవి !

మొదట చూచిన యంతలో మూఁగ మొనసి
'ఓసి దౌర్భాగ్యురాల ! ఆఁగూన మేల !
ఏమియును లేనినన్ను వరించి వచ్చి
ఏ మనుభవింప వచ్చినా వేమి !' యనగ.

'ఓయి మోహన! దిశ లెల్ల నొక్కపెట్టి
తిరిగి వచ్చితి నీవంటివరుడు లేడు
నీహృదయవీధి కానవసిత మింత
కరగిపోయిన నేనును కరగిపోదు!'

'నీన ప్రేమప్రపూర్ణసుందిరము నోయి!
భగభగనిమండు నాస్వరూపమ్ము కొఱకు
ఎంత మాధుర్యపీఠి నీయీనుమనస్సు
దాగుకొనియెద నంతరాంతరములందు.

అబ్ధిగర్భంబులో బడబాగ్ని గలదు!
నేను నీగర్భమందున నిలచిపోదు!
మారుమాటాడవద్దుసుమా! మదీయ
హృదయతృష్ణ శమింపజేసెదవు నీవు!

*

భాష్పబిందూత్కరంబుల పాద్య మిచ్చి
వేడినిట్టూర్పు గాడ్పులు వీవనలుగ
కౌగిట గదించుకొంటి నాకాళరాత్రి,
అంజనాచలవర్షమ్ము లధిక మయ్యె!

ఎవరు నీవు? ౧౫

ఎవరు నీవు? హృదంబుజ మిటు హరించి
కనఁబడి కనంబడవు! నభోఽంగణమునందుఁ
పులుఁగునై నిన్ను వెదకుచుఁ బోయినాను.
దిగ్దిగంతరారామ వీథికలపైన.

మండుటెండల వాడి సౌమ్మసిరి పోవ
నాహృదంతరంబున జనసం బెలంది
ఏమొ పాడితి గాని నాయీ శ్రవణము
లందుకోఁజాల లేక శూన్యత్వ మొందె.

చిమ్మచీకట్లలోన నా చెంత నిలిచి
వేణువూదిన యట్టులు గానసుధలు
చల్లినటు లున్న దీవ్యస్వనరణి యేమొ,
ఇట్టుల భ్రమింపచేసెద వెవరు నీవు?

తెలుంగుపాట ౧౬

౧

తెలుంగుభూమిలో జన్మించితిని
తెలుంగు గాడ్పులనే పీల్చితిని
తెలుంగు నీరమునే త్రాగితిని
తెలుంగువాండ నేను!
సంపద
కలుగువాండ నేను!

౨

అలరుతేనెలకు నావలిగట్టగ
కండచక్కెరకుం గడనలు సాగింప
అమృతపుసోనలలో తిరుగాడే
తెలుంగుబాస నాది!
కమ్మని
తెలుంగుపలుకు నాది!

౩

కత్తితళుకులాఁ గాఁరెంపేంచే
మత్తవైరులూ మాయం బాయురే!
మత్తిలుశత్రుల మర్దించినఁగా

కత్తి తెలుఁగు నాది !

వెలిఁగే

కమ్మతళుకు నాది !

౪

తెలుఁగుతల్లికై చచ్చిపోయెదను

తెలుఁగుభాష కందిత్తు జీవములు

తెలుఁగు సోదరులె దేవులు నాకుం !

తెలుఁగువాఁడ నేను

సంపద

కలుగువాఁడ నేను !

మాయూరు ౧౭

అచట వీచెడు మందమందానిలంబు
మలయపర్వతకుమారసీమలకుఁ బోవు!
ఆ పవిత్రములైన దివ్యాంబువులకు
స్వర్ణదీగర్భపావనాంచలము లుండు!

పండి మిలమిలలాడెడు పంటచేలు
తరతరంబుల మాజీవితంబుఁ గాచు
మధురభూమీజషండముల్ మలయశీత
లాంతరసమీరపుంజాయ లాక్రమించు!

దుఃఖములు వేలకొలఁదిగా దొరలనిమ్ము!
జన్మభూమి పవిత్రదేశమునయందు
పొరలు నానందరేఖల వెఱపు పుట్టి
అంటనేయంట వీహ్లాదమూంతరంబు!

కవిబ్రహ్మ ౧౮

చివురుతేనెకరుల్లు వాసించినవియు
నీతెలుఁగుకైత కమ్మని నిగ్గులందు
వాని గ్రహియింపలేక మా మానసములు
అల్లకల్లోల మందెడు నయ్య! సుకవి!

అదిర! తావకసుకవితా మధువునందు
వేదమే యైన భారతగాథ ప్రమూఁగి
కర్మరత్నంబునకు కనకంబునకును
బొందికలు మూఁగిపోయెనుభళి! కవీంద్ర!

అమృతపేశల మైనసీ విమలకవితఁ
ద్రావి సంజాత మాకరందస్రవంతి
నోలలాడఁగఁ బూర్వజన్మల పుణ్య
మెల్ల మారూపు నొందె ని కేమనఁగను!

అదిగో మాకు వినంబడు నయ్య! ధర్మ
రాజుపావిత్ర్యగీతి, వీరాతిధీర
విజయగాండీవరణిత మహోర్వ్యస్వనంబు
పెన్నతరఁగల పాటలవెన్నలోన!

నిర్వేదము ౧౬

ఈ విశాలజగత్తులో నే నొకండ
దుఃఖజీవిగఁ గన్పట్టుదునుర నాథ!
గాఢకల్లోలజలధిఁ జుక్కాని లేని
పడవ నైపోయె నోయి నాపాడుబ్రతుకు!

గాలి యెటు వీవ నటువైపు కదలు నౌక
ఈ విలయఘూర్ణితోర్ముల, నీ ప్రభంజ
నోగ్రనాట్యాల నాజీవనోదయంబు
ప్రయ్యలగు నేమొ రక్షించువారు లేక!

దాఁటవలసిన దీసముద్రమును నింక
నెంత యేనియుఁ గలదు, నే నెట్లు పోదు?
కాలుసేతులు వణకు దుఃఖములు గ్రమ్మ
ఈ మహాంధలోకములు నన్నెడ్చివైచు.

అమృతదివ్యము లైన నీయంఘ్రియుగ్మ
దివ్య తేజస్స్రవంతుల తేలిపోయి
నాదు జీవనభాండ మేనాడు నీదు
పాదయుగమందు నుంతునో! స్వామిమూ[illegible]

శైశవస్మృతి ౨౦

ఆడుకొన్నాము! సమాజసౌహార్దసరణిఁ
బాడుకొన్నాము! నైర్మల్యభావఘణితిఁ
జూచుచుండఁగ నిది యేమి చోద్య మగునొ?
శైశవమ! వీడిపోదువా! శంపవోలె.

ప్రకృతిమాధుర్యరసమును బంచిపెట్టు
జలధరవసాన రమణీయసాంధ్యదేవి
దాచుకొన్నది తనదు చేతస్సునందు
మన యమూల్యసుహృద్భావమంజరులను.

మావిపిందెలవగరు కమ్మందనంబు
మాదు జిహ్వాక సంవత్సరాదిముంద
అనుభవించిన దార! నీ నెనరుకలిమి.

ఐహికస్వర్గరాజ్యమా! అతులితముగ
నీ మధురవీక్షణార్చిరానీత మైన
సత్కృపారేఖ నప్పుడే సడలఁజేసి
దుఃఖపుతరంగలం దేలఁ దూఁగఁజేతు?
అపుడు నా కున్న హృదయప్రహర్షరోచి
నేఁడు కనుఁగవపొంత నిర్నిద్రభావ

పల్లవంబుల శోభల సల్లుకొనుచు
మఱపు రాకున్నయది నిరంతరముగాను.

చివురుచేతుల మవ్వముల్ గవియుచుండఁ
గాళ్ళచిఱుగజ్జియల ఝణత్కార మొదవ
మాయ నెఱుఁగనినా పూర్వప్రాయమందు
నాటలాడితిఁ దన్మయతాంచితముగ.

శైశవస్మృతి నెడఁదలో సంచరింపఁ
జింత లెల్లను మ్రగ్గనా యంతరాత్మ
ఓసి యిహలోకదివమ! నన్నాపినావె?
నా మనోఽనందముల నెల్ల నాఁచికొనుచు.

మా సరోవరతటమున మలయుపిల్ల
గాడ్పుటలలకు ముంగురుల్ కదలుచుండ
కాగితంపునోకలఁ దరంగాల విడిచి
అవి చలింపగ నానంద మందినాము !

శ్రావణాంభోద మంజునభోవిటంక
మును గనుంగొన హర్షంబు ముమ్మరింప
నోలయు తెమ్మెర కెరటాల నోలలాడి
సేతుబంధన రచనంబుఁ జేసినాము !

నాఁటి యానందకేళనము, నాఁటి మధుర
క్రీడలందునఁ దోలకాడు ప్రోషితసము

నేఁడు సంస్మృతిమాత్రాన నింపుఁగనుఁ
హర్ష సూచిత కోష్ణ బాష్పాంకురములు!

ఆ మహానంద రాజ్య మెట్లేఁగె నొకొ?
ఆ మహత్తరసౌఖ్య మె ట్లనుభవింతు?
పోయినది! యింక రాదు కాఁబోలు నర!
అమృతఖండము దేవతాత్వమున కెట్లు.

అతితరగభీర మైన భవాబ్ధియందు
సౌఖ్యమయకూలనామ్న శైశవము దాఁటి
పార మంటని యాగురువారిరాశి
మధ్యమునఁ జిక్కుఁబడుదును గాఁబోలు! ముగుడ లేక.

దుఃఖతుంగతరంగదోదూయమాన
మీ భవాంబుధి దీనిఁ దరించు టెట్లు?
ఓ జగద్రక్షకా! భవదుజ్జ్వలతర
సత్కృపాప్లవ మంపి న న్నాకు మయ్య!

ప్రేమజ్యోత్స్న ౨౧

ఓ సుధావాహినీ! యిట నొప్పు తాఁకి
పొంగిపోవు సౌందర్యతరంగమాల!
ఆ కనులలోనె యున్నది, అమృతకోటి
కందుకోలేని దివ్యప్రేమామృతంబు.

ఓ విరియ పూచుకొన్న క్రొమ్మావి లేఁత
పసరుటాకుంబసందుల మిసిమి! తేనె
కెరటములఁ దేలియాడు క్రొవ్విరి! మునింగి
పోదు నీలోన మేల్కొల్పఁబోకు నన్ను!
ఓ యమృతవాహినీ!............

ఓం ౨౨

నేను దైవాంశవలన జన్మించితి నని
నా యపారతపోబలమే యనంత
రత్నముల వెల్లిగించునో,......
ప్రజ్వలించి
యేయనంత నక్షత్రము లేల గలదో!

నాకభువనమ్ములోని మన్మథసహస్ర
జీవనాధార, నవనవోత్సేక యౌవ
నోదయోన్మత్త,- యే జగన్మోహనాంగి
నా కనుగెలంకులందు చంచలలు తిరుగు,
భావనాకాశవీథికఁ బట్టువడునో!

*

అని భయంపడి నా జీవితాధ్వ మెల్ల
కంటకితగాఢముగ జేసి కనులు లేని
భావమూర్తిని పెద్దత్రోవ లావరించి
నే కలవరించు నమృతమాణిక్యదీప్తి
నీలనీలాంబుదములలో నిహ్నవించి
ఎవ్వ రీశంకితమనస్కుఁ డెవ్వ రితఁడు!
బాట కడ్డముగా పడి పలుకబోడు!
యామినీమార్గమున శోక మాక్రమించు

నా నిరాశాతపస్విని కాంతిఁ జేయు
మొసఁగు సుమహార్థమందునఁ నోసరిల్లు

ఆశలు వెలింగి చైతన్య మావరించి
భాసనీయజ్యోతిష్పరంపరలలోన
మరల పయనమ్ము గట్టినా మార్గమునకు
ఎవ్వరీశంకితమనస్కుఁ డెవ్వరితఁడు—
అడ్డపడి, సాగనీఁడొక్క— అడుగుగూడ.

పొద ౨౩

౧

నా చెలిమికాఁ డొకండు సూనవనగర్భ
లోన జన్మించి కఱకుటంపాన లేఁగ
కోర్కె లుదయించు డెందలో నగఁ గోసిసేయు
విధికి లొంగి యుగ్రబ్రతుకు నే గడపినాఁడు!
ఎన్నినాళులో గడచిన యీపొద
వృత్తి మిగుల సంభవించి, యీసిరపుమూఁగు
మత్తిలిననాకు నెచ్చెలిమాట గుర్తు
ఒక్క స్మృతిగాని, తాఁకీసిన చిక్కు లేదు.

౨

నేఁ డకస్మాత్తుగా దారినే గమించు
నాకు చెలికాఁడు ప్రత్యక్షమై కనఁబడె.
ఆతఁ డాదారి ప్రక్క భయంకరంపు
ముండ్లు లెద నాటుకొని నిలుచుండె, నతని
హృదయరక్తంపుబిందువు లొదిగి యొదిగి
సలసల జ్వలించుచున్నవి సరిక్రొత్తకాంతి.

౩

అతఁడు నేఁ డొక కంటకాన్విత విశీర్ణ
మైన పొదరూపమున జన్మ మందినాఁడు!

ప్రార్థన ౨౪

మధురతాసీమ నైన యీ మల్లెపువ్వు
నందు మమకార, మంతు లేనట్టి తృష్ణ
నాకుఁ గల్పించు నిద సుగంధములు వీఁగు
వాడిపోవురా! యని చెప్పవద్దు నీవు!

దాని యంతఃపరీమళశ్రీనిధాన
మందు కదలాడ నాయాత్మ, స్వప్నమాన
మధురసన్మగ్నషట్పదముగ మెలఁగి
వాసిత దాని సౌరభ నుతుల్ ప్రోవఁగా!

అది వికాసము నేఁడున యున్న! దాని
లోని ప్రేమ ప్రవేశ సంధ్యాన వాఁగు
సాధిక మనోజ్ఞ భగ్నహార్మ్యమ్ములు యుగము
గాలి కదలదే! హృదయము కొంత లూఁగ!

కవితా ప్రణయిని ౨౫

నా సర్వస్వము నీ కొసంగెదను గాం
తా! మంజులాపాంగనీ
హాసాదామిని నైన నీ నయనశ
శ్వద్రాగమాధుర్యమో
లాసాంగత్యము జన్మజన్మలకుఁ దే
లంజేయుతన్ నన్ను, నీ
తో సల్లాపము లాడుచుం బనిగ మ్యా
త్యద్వారముల్ దాఁటియున్.

ప్రాతర్మరుదూర్మికాచయము వా
సించెన్ భవత్సౌరభ
శ్రీప్రీతుండయి యుష్కకిశోరకవి మ
ల్లీవల్లరుల్ తెచ్చి, దే
వీ! ప్రేమప్రమదాశ్రుసేచనము గా
వించెన్ భవత్కుంతలీ
శ్రీప్రేమోదయరాగమంజరుల శాం
తిం బొందు కొంతూలతన్.

ఎంతటి మాధ్యమూర్తివి? జ
నించిన దాదిగ నీమనోజ్ఞతా

దంతురితంబయ్యె, విలయ

దాహము వ్రేల్మిడిఁ జూచుచున్నవి

స్వాంతము నెంత కర్కశపు

చాయలఁ దిద్దితి వీర ! నానాజ

న్మాంతరవేళ సిసాబగు

లందలి కన్నుఁదనంబు పేర్చుచోఁ !

నిందావాక్యములో, ప్రశంసములో న

న్నించెదఁ భవ్యగీతనే

నేఁ, ప్రవారిఁ నామమానసము శాం

తిఁ బొందుఁ గల్లోలమా

లాందోళాంకితవార్ధి ఘోషముల నా

యుష్యం దాఁటి, నో రేఖుఁ

ల్కుం దొల్కాడద శోభానము ఘనో

లావణ్యముగ్ధాస్మృతి !

కాళిదాసు ౨౬

ఏ శుభోదయవేళ నీయీ విన్పించి
గీతులు స్రవించినదియో? రాగిల్లినవియు,
మా మనఃపాత్రికలయందు మధుకణములగా
తీయందనములు పాడు గీతికలు నీవు.

ఏ రసాలాగ్రవీథిక నిప్పురుపెట్టి
మ్రోఁగినదో నీదు గీతికారాగమధువు
రామగిర్యాశ్రమమున రారాజభటుఁడు
నిన్ను నమ్మి యూహావీథి నిలిచినాఁడు!

ఈ యరణ్యౌకసుల స్నేహ మింతవరకు
తెచ్చినది మాకుఁ గన్నీరు తేనెసోన
నీదయాలోచనంబులు మేదురిల్లి
అశ్రువిలయవర్షాసమయములు తోఁచు..

మా శకుంతల భర్త్రవమానిత యగుచు
స్వీయబంధులచేత దూషింపఁబడియు
నా నిరాశావిలుప్తదృగంచలముల
మూఁడులోకాల నేడ్పించు ప్రోడ నీవు!

ప్రణయవారిధికల్లోలఘనతఁ దేలి
నీదుగీతము రోదసీవీథి నిండ
ఈ యశఃకాయమును భజియించి మేము-
పుణ్యులము నిన్ను విన్నచో పులకరింపు..

చలి ౨౮

శీతలానిలములు వీచుచును గర్జిలు!
నాతనూలతోఁ గంపమునందుఁ ద్రోసి
ఎచట గడియుంచుకొన్నఁగాని యాయుష్యగ
యోతనాస్తిత్వములు నను నాగ్రహించు.

ఈమహాంధకారమున్ను నదియుఁ దోచు
అగ్నియును వాయువును గోల సంకోచగము
నిద్రయముఁ గూడిన హేయంబును నీము నున్నదము
భీతిచే నాసహ్యాదంబును కెంపరిల్లు.

ఈచలిలేని తావుకోఁజ
కేఁ దిరుగాడితి నిజగంబునఁ
జూచినఁ జూచినఁ దనసము
నూదారంభ్రరుచ్చినయట్లుయున్న, ఓ
చో! చలి లేనట్టి నశి యు
దగ్రమహాగ్రహామూర్తి, నేను నా
యాచలి యున్నతావునను
ముష్టి నింగబడినాఁడ ధీరుఁడన్.

క్రీడ ౨౮

ఈమహాభ్రసౌధంబున నే నొసగుచు
తెగెడుతంత్రులతోడనే తీవిచిపట్టి
నానదించు వీణాంవగానమహిమ
పూర్తవెట్టెదు నోయి! ఆశాంతములగు.

ఆ మహాత్తరగానము ఘల్లునపుడు
నాదు హృద్దయము తారకాపీఠి కంటెఁ
బైన నొదిగి స్వర్గమహీజసూనమధువుఁ
గుదువఁబెట్టును నానంద మొదిగికొనఁగ.

నాదు కన్నీటిధారల నిదిగగంప
భూములను ముంచి తేల్చెదంబో! తపించు
వారిపావిత్ర్యధార భూవలయమునకు
నా యొసంగిన దానంబుసుదుంబు సుమ్ము!

కృష్ణవేణి ౨౯

ఏ యనూహ్యయుగంబుల నిన్ను దెల్గు
నెత్తురుల పెచ్చుఁదనములు నేర్చినావొ ?
నీ గభీరమూర్తినిఁ గన్న నేఁడు నాకుఁ
వెలుఁగు తెలుఁగను సమ్మోహగీతులు సదంగెం.

కాలము దాఁటి దిక్కులను
  గ్రమ్మిన నూత్నకళామరీచికల్
నీలము లైన యంబుదన
  నీతలవీథుల నాఁగియుండె, నీ
లాలితవీచికాస్వనము
  లం ధ్వనియించినఁగూడ, సజ్జనా
లోలుర మేము తన్మధుర
  లోలుపవృత్తులు కానఁజాలముల్.

ఈ మహాగ్రీష్మమూర్తి దహింప మమ్ము
నీ మనోహరశైత్యనిభృతవీథుఁ
దల్లి ! దివిసన్న దీసుధాంతఃపవిత్ర
కలశ మందిన పులకరింపులును మాకు.

నీ కృపావాహినీసేకంబులందున
  జనియించినార మస్మచ్ఛరీర

రూపంబు నీకడనే పాలు త్రాఁపి పో

షింపఁగాఁబడిన చిన్నవాఁడు

ఓదయామాదేవతా ! యుగయుగాంతరాబ్ధిలో

మఱచిపోయితిని నినుమధురిమమునుఁగా

జీవనసంధ్యలోఁ బదకిపోయిన నాఁడు

భౌతికశాంతిరసరిక్తాస్థి

సంచయంబులు నీసుధాప్రాంచితంబు

వేణికలలోన దాఁగుఁ దల్లి ! నసిని

సంతమసజాలములు మమ్ముఁ బడిపైచి

నీపదధ్యాననియాతుఁ ద్రోపుచుండు.

పద్యాలు 30

ఎచట జనియించినారలో యెవ్వఁ రెఱుఁగరు!
నా కలమునందు ప్రవహించినారు మీరు
నేఁడు దండహ్యామాసవహ్నికలు మిమ్ము
నావరించును విశ్రాంతి నందుకొనుఁడు!

కాలపురుషుండు బ్రహ్మాండగర్భమందు
నవ్యమోహాసవా పరిణామగీతిఁ
పాడుచున్నాఁడు విశ్వగర్భమునఁ బొందుఁ
బొందు కసరాక లీనమై పొందు మీరు!

అభము శుభము నెఱుంగని యట్టివాఁడు
వెలిచి వచ్చిరి తూలికాంచలముఁ గూర్చి
ఆడుకొన్నాను నైజసౌహార్దగరిమ
పొందు కసరాక మాయమై పొందు మీరు!

క్రొత్తతావిఁ సందు లొత్తుకొన్నవి బలే !
నెఱమల్లె తీవపందిరులయందు,
చిఱుతకోయిల భుజించిన కిసాలయములలో
స్వాతంత్ర్యరాగముల్ సందడించె,
పలికించుకొన్నవి సెలలు రాగంబులు
వనలక్ష్మి ప్రేమవాసనలు కొన్ని
మాధుర్యవాహినీ మసృణవీచికలలోఁ
గవికిశోరుల గీతరవము మ్రోగ,
లాజలుగఁ బూలఁ దీవయిల్లాండ్రు చల్ల
మాధవుఁడు వచ్చినాఁడు, భంభరకుమారి
కా మనోహరరాగమార్గములయందుఁ
దేనెలు కరుళ్లు కట్టి చిందించుకొనియె.

విశ్వవాణీనవ్యవీణారవంబులు
శాంత్యాశ్రమంబులో సందడించె
సత్యాగ్రహవ్రతాచరణంబు లుర్వరా
పారతంత్ర్యంబును బారఁద్రోలె
భారతీదేవి సంస్మేర రోచిస్సులోఁ
కల్యాణరాగముల్ క్రమ్ముకొనియె.

హృదయవిపంచికాముదితగీతములలోన
ప్రణయవాహినస్వయంబుకణము గాని క!

విశ్వరంగము చైతన్యవిస్తృత మయి
నవనవోన్మేషబృందావనంబునందు
బాలగోపాలు వేణుగీతాలలోన
సన్వయముఁ జేసుకొన్నది హార్ష రేఖ.

లేడికన్నియ ముద్దులాడు శార్దూలంబు
నెనలేని ప్రేమంబు పెనచికొనియు
మత్తవారణమును మర్యాదగాఁ జూచె
దత్కుంభపీఠిన సక్తమృగరాజు
ఎలుకపిల్లకు ముద్దు లిచ్చు మార్జాలంబు
కలుకుగోళ్లల ప్రేమ విరిసికొనియు
పావురంబును డేగ ప్రబలమత్సర మీఁగి
నీడంబులందుఁ దూఁగాడుచుండె
విశ్వకల్యాణగీతికావ్యక్తిలోన
మ్రోగుచున్నది సుకృతారాగగరిమ
అదిగో! ఉదయాస్తమయములయందె వెలుగు
బాలభాస్వంతురోచిరుద్వేలదీప్తి.

మార్గమునఁ బోవుచున్నారు, మధురమైన
కంఠరవమున గీతముల్ కందళింప

అప్సరఃకన్యకాళి నృత్యములలోనఁ
గ్రొత్తతనపు గీతంబులు కొసరుకొనుచు.

ఆత్మకుసుమము లర్పించునట్టివారి
వదనములయందు హాస్యంబు లొదిగికొనుచు
మృత్యుదేవీభయంకరనృత్యమును
లెక్క చేయుటయే లేదులే! సఖుఁడా!

సంవత్సరాది ౩౨

పృథివీథుల నేవియో వినఁగనయ్యెఁ
గలకలాలాపవిహగగీతు లవి గేయము?
చిన్నరుచిన్నరుగున నేవియో చిన్నె లొలయ
మధురిమానందరేఖాకొమసుధలో గేయము?
కొమ్మకొమ్మను నేదియో కమ్మఁదనము
క్రొత్త తావిని సందులఁ గ్రుమ్మరించె.

చక్కఁదనములసామి వసంతరాజు
ఆలపించెడు పులుగురాగాలలోన
నేమొ? అమృతనారాశిలో నిండు యమునగాఁ
జెప్పలేని కమ్మఁదనాలు చిప్పిలినవి.

ఆమని మొదలు సమస్త ప్రకృతిలోను,
విశ్వనర్తనలీలావిలాసములు
గాదు పరిణామగీతులు నాట్యమించె.

రాత్రిబగడమాటునఁ బుట్టు గీతి పాట
విశ్వసంరక్షకునిమీఁద వినుతిగీతము,
పొంపుచున్నాము! దేవుని దీవెనమున
కొన్ని దీర్ఘాత్ర సఫలమై మునఁగువారా...!

సెలయేరు 33

నన్ను బంధించు ప్రకృతిబంధములు లేవు
ఏమహీధ్రకూటంబులనో మనోజ్ఞ
గానములఁ జిమ్ముచును దరంగాలతోడ
నాడుకొందును నాకు నేఁ దోడు నగుచు.

సూటిగాఁ బోవవలె నన్న మాట గోల!
పోవుచుందు యదేచ్ఛతో, పోయిపోయి
పాడుకొనుచుందుఁ గమ్మనిపాట లెల్ల
గణయతిప్రాసలక్షణాంకములు లేక.

నన్ను బంధించు ప్రకృతిబంధములు లేవు
ఏమహీధ్రకూటంబులనో మనోజ్ఞ
గానములఁ జిమ్ముచును దరంగాలతోడ
నాడుకొందును నాకు నేఁ దోడు నగుచు.

కోయిల ౩౮

పాడుకొనుమమ్మ! కోయిలా! పాడుకొనుము!
చివురుటాకు సొబంగులం జిదుముకొనుచు
ఆమ్రవాటికా శాఖికాభ్యంతరమున
రసపదాలా పరాగపూరములు గ్రమ్మ.

నాకువలె నీకు దుఃఖబంధములు లేవు
నాకువలె నీకు బాహ్యచింతలును లేవు
సమధికానందరస రాజ్యరమవు నీవు
పాడుకొనుమమ్మ! కోయిలా! పాడుకొనుము!

* * *

ఏ చివురుటాకుపొదలనో, యే లతాగ్ర
సీమలందునో చివురులు చిదిమి మెసవి
మానసాతీత సౌహృదమర్మగీతిఁ
పాడుకొనుమమ్మ! కోయిలా! పాడుకొనుము!
నాకువలె నీకు బాహ్యచింతలును లేవు
నాకువలె నీకు దుఃఖబంధములు లేవు
సమధికానందరస రాజ్యరమవు నీవు
పాడుకొనుమమ్మ! కోయిలా! పాడుకొనుము!

నన్నుఁ గాని పొమ్ము! నీదుగానంపువధిని
వత్తు నిదిగో! శారీరకపతత్రయుగళి

నెగురఁజాలన భావనాభ్ర నాగధంబు
నడపెద ననంతమధురగానములఁ బ్రోగిన.

నన్నుఁ గప్పిన బాహ్యబంధము తెంపి
మ్రోఁగుచున్నది నీగీత ముగ్ధరవము
ఎగిరి వత్తును లే! యుగవిగమవేళ
నిన్నుఁ గూడి మాధుర్యముల్ నింపుకొంటకు.

ఓ మధుమనోజ్ఞ! నీగళధామమందు
నిలువఁగానిమ్ము నా చిన్ని తెలుఁగు పాట
నీవు స్వేచ్ఛాస్రవంతివి, నిండి పొంగి
గట్లు త్రెంచుకొంటివి మనోఁగి గానమునఁగిడి.

నాకువలె నీకు దుఃఖబంధములు లేవు
నాకువలె నీకు బాహ్యచింతలును లేవు
సమధికానంద-రసరాజ్యరమ్యవు నీవు
పాడుకొను మమ్మ! కోయిలా! భావగీతి.

గమ్యస్థానము. ౩౮

౧

ఇది పృథక్స్వర్గగామి నై యుట్టకేని
చేరుకొనుమయ్య! నీపదాంభోరుహాములు.

౨

ఈ పికంబు పాడెడు గీతు లెల్ల. నీదు
ప్రణయరాజ్యపీఠికపైనఁ గనును తావు.

నీవు పైన - నే నిక్కడ ! ౩౬

౧

ఆ హిమవన్నగాయతశి
ఖాగ్రములందున సేవకావళీ
వ్యాహృతు లాదివస్ఫుటిస
భాంతరతాండవదప్సరోఽంగనా
మోహనకింకిణీసినద
ముల్ ఖినిపింపఁగ నేకమూర్తివై
ఊహాలులేని నిర్గుణము
హోవలయం బయినాఁడ వీశ్వరా !

ఆశావీథుల నీవ్యదర్చిషము లు
ద్యల్లోకబంధుప్రభా
వేశంబుల్ త్రుటి సేయ నిర్గుణపరా
వృత్తిన్ జగజ్జాల మా
దేశించున్ భవదీయశాసనము కా
దే ! తోఁచువో నల్ల ప్రా
చీశైలాంతరరాగరక్తిమల వి
శ్వేశా ! కృపాసాగరా !

౨

నీపదయుగ్మ మంటియుఁ బు
నీతుఁడ నయ్యెడు కాంతు నీహిమ

వ్యాపృతకర్మశాశ్వములు
పైపడుచున్ మరి లేచుచున్ [illegible]ధా

దీపితమైన నాతనువు
తేజము నేది చలింప నీయద

శ్రీ పులకింపు తేజముల
చెంత నిలంబడలేన యీశ్వరా!

నీకడ దుర్నిరీక్ష్య మగు
నీగుచి నోగవలేన, నీయద

శ్రీకమనీయతల్ వ్యాపయ
నీవు గ్రహింపఁగ నాదునాకాంతు గనుం

తో కల దేమి నేతు! సరి
భూసరమానుష గాత్రయష్టి నీ

కై కొనితెచ్చితిన్ గొను మ
హా ప్రభు! ఇంతియు చాలు ధన్యుఁడన్.

నీ వాతుంగ మహాగ్రకూటములపై,
నే నీయధోలోకమున

దేవా! వాగుచు కూడిమంటుఁ గలిసిం[illegible]
డ్రీ! సర్వంగాంగోకు నీ[illegible]

సేవాధీనత మున్న నామనములోఁ
జేరున్ నిరాశాకళల్

నీవే యి ట్లొసగింపఁ బ్రాణ మొసఁగే
నిన్ బ్రోచునా నీవునిన్.

కవి ౩౨

భావవీచిక లెడనెడ నావరింప
గౌముదీధౌత శర్వరీగర్భమందుఁ
గలితమాధుర్యరససముజ్జ్వలము లైన
ప్రణయగీతాలు హాయిగాఁ బాడు మోయి!

చిలికింపుమోయి! ఆశావిహంగవ్యాలో
మీసరం బైన పీయూషలహరి,
నొలికింపవోయి! వియోగభాష్పములలో
నానందసిక్తమౌ యశ్రువారి,
పలికింపుమా! కిరాతుల మనోసీమలలో
నవఘృణాసించితానందగీతి,
సాధింపుమోయి! పాషాణకర్కశతలో
మంజులాగరపుష్పమార్దవంబు,
కలితభావతరంగమ్ము లయ్యు నపుడ
దాఁగికొని యున్న యశ్రుతరాగగరిమ
కమ్మఁదనము పిసాళించు కవితఁ బాడి
ప్రకృతి నానందడోలి నూపంగదోయి!

పరీక్షణము ౩౭

తళుకు వెన్నెల నవ్వు కురిసే
జలజవైరిని కారు గ్రమ్మిన
నల్లమబ్బులు చిమ్మచీకటు
లల్లుకొని పోయెనా!

లేతకెరటాలందు చిక్కిన
పూతపెట్టి కొంటెనాగులు,
మండుటెండల తాళజాలక
ఎండిపోయినవి!

ప్రణయ మోహాన పారవశ్యపు
ఘణితు లేరి సదించుకొనగా
వీణ, తంత్రులు తాళ్ళూనియమ్మై
విరిగిపోయినది!

కాలపురుషుని నృత్య మదిరా!
ఆలకించుచు నూటికి దిక్కుల
కాలుసేతులు మోకరిల బడి
కాచుకొని యుంటిన్!

సముద్రము ౩౯

ఓ ! లహరోత్తుంగభంగనాట్యనయనముల
ఘూర్ణమానవారాన్నిధి క్రుద్ధుఁడై పెచ్చ్య,
నన్ను గ్రసియింప వేయిదంష్ట్రలను జూపి
వేచియున్నాఁడు తనపొట్ట వేసికొనఁగ !

ఎందు కేమి భయంబు ! నేనే స్వయముగ
వెళ్లి మునిఁగెద వార్ధిగంభీరవీథి
ఎఱుఁగనా యేమి ? సాగరాంతరమునందు
విమల నైశ్చల్య శాంతిగీతములు ప్రవాయు.

అతఁడు ముందు ! ౪౦

ప్రశ్న

ఇరు లలముకొన్న విపిన బంధుర పథాల
నొంటరిగ నెచ్చటకుఁ బోవుచుంటివి నోయి !
చూడ్కి హరియించు నీతమస్సున, జ్వాలన్న
లేనవీనరోచిస్సు లేనేనిఁ గలవా ?
అతి భయంకర వ్యాఘ్రసంతతులు గర్జ
లవె వినంబడు హృదయశల్యములుగ దాఁకి,
గుండె లవియించి నీకొండకోన లెట్లు
దాఁటుదవో నేమొ? ప్రాణాలపైట పడెదో ?

నేను

నే నొకండన కాదు, మణికిరీట
ధారి యాపుణ్యమూర్తి పథంబు ముందు,
ఆ యనంత తేజోరాశి ననుగమింతు
దుర్నిరీక్ష్యరోచిస్సంతతులు వెనుబడి.
అతఁడు ముందు ! నే నాతని ననుసరింతు
ఛాయవోలె, శర్వరియును, చంద్రుఁడు బలె
అతని మురళీరవోద్గత గతులలోన
నాదు కంఠస్వనంబు వెన్నాడి యుండు.
అతని పద మంటి నా పద మడుగుచుండు
అతనిదీప్తులు నా కాంతి కుతుక ముండు,
అతఁడు ముందు నే నాతని ననుగమింతు
ఛాయవోలె, శర్వరియును చంద్రుఁడు బలె !

జోలపాట ౪౧

ఏడువకురా తండ్రి
ఏడువకురా !
లోకాలు మూఁటిలో
నీకన్న పెద్దవరు ?
ఏడువకురా తండ్రి!
ఏడువకురా!

నీ చిన్నినవ్వులో
నిగ్గు తేలే రేక
పదునాల్గుజగములకు
ప్రాణ మిచ్చేనురా !
ఏడువకురా తండ్రి !
ఏడువకురా!

నీ ముద్దుమోములో
నిద్ర బొందినయంత
తన్మయత్వమున యీ
ధరణి నర్తించేను
ఏడువకురా తండ్రి
ఏడువకురా !

విప్రవీరుఁడు ౪౨

౧

కరమునందు సితాసి భాసిల
నురుపరాక్రమ మాత్మ నొలయఁగ
కదన మొనరింపంగ వెడలెను
ఖడ్గతిక్కన్న!

౨

ఇరుకెలంకుల యోధనిచయము
వరుసగా స్తోత్రములు సేయుచుఁ
బరఁగుచుండఁగ ఖడ్గతిక్కన
-కరము భాసిలెను!

౩

కదనరంగము భీకరం బయి
క్రాలుచుండ నరాతిసేనలు
వరుసఁ దీరిచి, తనరుచుండెడి ర
-వార్యశౌర్యమున!.

౪

సమరదుందుభి మ్రోసె నొక్కట,
సరసఁగల విహాగప్రతానము,

దుందుభిధ్వానమ్ము ఖిని భీ
తిం దనర్చెఁ గను!

౫

ఖడ్గతిక్కన, సత్త్విఁ జేఁ గాని
కాలు ప్రోలికి సంపుచుండెను!
సమదవారణనిచయపరివృత
శాత్రవోత్కరమూ!

౬

సమరస్థాతలి సీస్గుపెంటలు
సమదశాత్రవరక్తధారలఁ
గనుట కెంతయొ! భీతి గొల్పుచుఁ
దనరుచూ నుండె!

౭

శాత్రవుల బాణాగ్నిరోచులు
విప్రవీరుని సేన యంతయు
మాఁడిపోవుచు నుండె! మిడుతలు
మాఁడిపోవుగతిన్.

౮

సేన నంతయుఁ గోలుపోవుచుఁ
జిన్నవోయెను! ఖడ్గతిక్కన

విరతదీప్తుల సంధ్యం బరంగెడి
—ఖరకరునివగిదిన్.

౧౦

అంతం దిక్కులన నెఱ్ఱంబారిన
యాననంబునం గారు, ఘర్మజ
లంబులం జేలాంచలంబునం
—దుడుచుకొని మగుడన్.

౧౧

వీరరస మెద వెల్లివిరియంగ
ఘోరతం గదనం బొనర్చెను!
భారతీయుల వేండి నెత్తురు
—నాళములం బాఱన్.

౧౨

శత్రువీరుల నెల్ల జంపుచు
నెత్తుటేరుల పాఱంజేసెను!
కాని, యొక్కం డేమి సేయం
—గలండు శాత్రవులన్.

౧౩

అంత, పిన్నమనాయం డనియెన్!
" ఆంపు మయ్యా! సమర మిప్పటికి

శటువిదప, సైన్యంబుఁ గూర్చుక
—నరయ రావచ్చున్.

౧౪

అంత వీరుం డాత్మగతముగ
"అక్కటకట! యి దేటి శౌర్యము
ఆహవంబునఁ బాఱిపోవుట!
—అతులహేయం బౌ"!

౧౫

దారిలోపల నతనిఁ గాంచిన
వార లెల్లరు, పుష్టిమిక్కిన
భీరుఁ డైనాఁ డంచు, హేళన
—సేయ మొదలిడిరి!

౧౬

సమరభీకరుఁ డైన తిక్కన
సకలమానవులును, హసింపఁగ,
మాఱు పలుకక యూరకుండెను
—కాలబద్ధుం డై!

౧౭

కడ కతని సహధర్మచారిణి
పడఁతి కింబలె మజ్జనమునకు

పసుపుముద్దయు నులకమంచమునఁ
బెట్టి హాసియించెన్.

౨౦

వేదకాలమునుండి యుండిన
వీరు లాయాంధ్రులకులంబున,
జనన మొందిన, విప్రవీరుఁడు!
శౌర్య ముస్ఫూర్తిఁ!

౨౧

పోరు తెల్లగాఁ దన్నుఁ బలికిన
పలుకు లన్నియు మూలకు త్రోచును
బాధఁ బెట్టఁగఁ భోజనమ్మును
బాసి కరమందున్.

౨౨

భానుకోటి ప్రభాపరిష్కృత
మైన కౌశేయము ధరించుక,
బయలువెడలెను సమరభూమికి,
భటులు కొల్వంగ!

౨౩

అంత శాత్రవసంచయమ్ములఁ
సంతకునిఁ గొసగీ టపంచుచు,

చండభాస్కరుఁ బోలుచుండెను !
- శాత్రవావళికిన్.

౨౪

విప్రవీరుని గీటుపంపఁగ
వినుతయశుఁ డా బ్రహ్మరుద్రుఁడు
సితకుఠారముఁ గేల నూఁదుక
చెలఁగె శౌర్యమున !

౨౫

సమదవారణయుగళి పగిదిన్
భయదకంఠీరవములట్టుల
విప్రవీరుఁడు బ్రహ్మరుద్రుఁడు
- వేడ్కఁ బోరి రాగిన్.

౨౬

అంతరిక్షమ్మున సుపర్వులు
అనుపమం బైనట్టి యాలము,
గనుచు విస్మయసంభ్రమంబులఁ
గాంచి గంధరును!

౨౭

కడకు రుద్రుఁడు విప్రవీరుఁడుఁ
గాశ్యపిని బడి పోరి రొక్కుటు,

ఖ్రీస్తతిక్కున, పాంచభౌతిక
కాయము వ్వీడిచెన్.

౨౮

దివమునం బూవృష్టి గురిసిరి
దేవతలు! మన విప్రవీరుని
దివ్యతేజము లీనమయ్యెను
దేనియందుననో!

౨౯

పూతచరితుండు పుణ్యపురుషుండు
భూతలంబున ఖ్రీస్తతిక్కున
నిజయశశ్చంద్రికలు దిక్కుల
నెగడుచుండుతను!

౩౦

గరిమమై ముత్యాలసరమున
విరచన మ్మొనరింపఁబడె నీ
విప్రవీరుని దివ్యచరితము
వెలుఁగు లయమునకు!*

* ౭, ౧౫, ౧౯ సంఖ్యలగ్రింప మందవలసినవి మాయమైనవి.

గీతావిహారము-౪౩

౧

ఉదయభానుని కిరణములలో
నొదిగియున్న విలాసమే
ముదితమై ప్రాతస్సుగీతా
సదనమందునఁ బాంధవేరా !

౨

చిగురుటాకుల లేఁతనగవుల
నెగడు ముగ్ధాక్షిస్సులే,
పగలు రేయియు హృదయగంగను
సాగయఁజేసెడు నొక్కులేగా.

౩

పూవుగుత్తుల తావులందునఁ
బ్రోవువడు నానందమే
శ్రీవసంతమనోజ్ఞగానముఁ
జేయఁ బ్రేరేపించెరా !

౪

నాదు హృదయానందమునకై
నాదు సంతోషమునకై
గీతములు రచియించి సతతము
ప్రీతి నాలాపించెదన్ !

ఉషఃప్రబోధము ౭౭

అంబరపీఠికావిహార
  గాంచితమంజువిహంగగానరా
వంబులు సేయుచున్నదుగ
  వంబుల నొక్కటఁ మేళవించి, ప్రా
శంబ జనంబులన్ బిలుచు
  లన్ నిదురఁగొట్టి, పవిత్రమాతృ పా
దంబులఁ బూజసేయుఁగ నొ
  నర్చు వారంగొను మాంధ్రపుత్రకా!

గౌతమీస్రోతస్సుతరంగములలో
  జిలిబిలి రాగాలవిలసనంబు,
తెలుఁగుఁగవిత్వంపు తేటపల్కుల లోన
  ముసురుకొన్నట్టి సమ్మోహనంబు,
పలనాడువీరగీతుల లో స్ఫూర్తి మొసరించు
  బాలచంద్రునియశఃప్రాభవంబు,
చెలువుఁ బాసిన యూరుఁగలుకోటగోడల
  నలుపించు కాకతీయుల యశంబు,
నొకటఁ దలపోఁతఁ గోత్రభాషాభిధనములు
కనుఁగొలంకులసోరిడు నిర్గతము లగును!
మఱచిపోతివి! సేయుమో మంజుగీతి
జ్ఞప్తి కలయుంతు నాంధ్ర యూషాసుపుత్ర!

పరువెత్తినారు! కృపాణానలోగ్రస
చలితహృద్వ్యథస్థులై శత్రుజనులు,
వినుతించినారు! నీసుసంప్రసన్నగానమును
మధురగీతముల సామాన్యప్రజలు,
ఆశ్చర్య మొందినా రనుపమరాజకీ
యాభిజ్ఞతను గని యాంగ్లజనులు,
ధన్యులైనారు! నీధారుణీస్పర్శచేఁ
బరదేశవాసులౌ ఘనవిజ్ఞులు,
నేఁ డిటుల స్మరణమాత్రమ్మె నెగడఁగా దె,
పొగడఁ దరమౌన నీపూర్వపౌరుషాగ్ని,
దహ్యమానవిరోధి వితానమునకు ?
మహితచారిత్ర! శ్రీ యాంధ్రమాతృపుత్ర!

కృష్ణరాయనియశోగీతికావళిఁ బాడుఁ
దుంగభద్రాంతరంగమాల,
కాకతీయాంధ్రభూపతుల, యోరుగల్లుకోట
రామణీయకమునఁ బ్రాభవోన్నతము,
చాళుక్యకీర్తికన్యలన గమనరంగ
గౌతమీవీచికాస్ఫూర్తి సముద్యల్లీల
బొబ్బిలికోటలోఁ బౌరుషజ్వాలనంబు
జంగాలకథల విశ్రాంతి నొందె,
వీరపలనాడుశోభావివిక్త మగుచు
నశ్రులఁ దొరఁగఁజేసెడు సతీయుగళి

స్మృతికిఁ దెమ్ము! భవదస్వాగ్వినుతయశము
మహితచారిత్ర! శ్రీమదాంధ్రమాతృపుత్ర!

కుసుమగుచ్ఛములలోఁ గ్రొందేనెఁ జిలికించు
కవితారభటియందుఁ గమ్మఁదనము,
వీరారిమానసవిదళన మ్మొనరించు
విక్రమలక్ష్మి పవిత్రప్రాజ,
శారదాంబా విపంచీగానమునఁ దాల్చు
మంజుల సంగీత మధురిమంబుఁ,
గోటగోడలపైనఁ గొల్లొందనము గుల్కు
లాలితశిల్పకళాపటిమము,
నెడఁదఁ దలపోసి, కాలంపుఁగడిమిచేత
దాస్యపిహితము లైన చిత్తములలోన
వెల్లువగ శౌర్యబీజాలు జల్లు మయ్య!
మహితచారిత్ర! శ్రీమదాంధ్రమాతృపుత్ర!

డంబు మీరెడి తారకాధ్వంబునందుఁ
గురిసెదరు! దేవతావళి విరులవాన,
విప్రసంతతు లంత పవిత్రగీతి
నాలపింతురు! శుభ మగు నాంధ్రతనయ!

భాషాసాంత్వనము ౭౫

కన్నుఁగొలఁకుల నశ్రు లగ్గలికఁ జార
దిక్కు లేనట్లుగాఁ జాలఁ బలవింపఁగ నేలొకో?
ముకుళితకరారవిందములై మ్రొక్కుచున్న
ననుఁ గుఱుచుపఱుప జయనినాదాళి వినుము !

చాళుక్యరాజ్యసామ్రాజ్యశ్రీల్ వినుమి
నెలరుపఁ దోడ్దోడ్తు సలిపినాఁడ !
పెన్నానదీమధుశ్రీగానగీతముల్
పొలయంగఁ బసివానఁ గుతికినాఁడ,
రెడ్డిరాజుల నగరీజయపుంటికల
తనర భోగంబుల నలసినాఁడ,
స్వాతంత్ర్యవల్లకీగ్రామకంపస్వనముల్
చిగిరింపఁ గీర్తించి సొగసినాఁడ,
ఆంధ్రరాజ్యకర్ణాటసింహాసనమునఁ
నర్తనంబుల నొకట నొనర్చినాఁడ !
వలదు వలవంత నీకు నశ్రువులు వెల్గ్ర
నమలసద్గుణశ్రేణి ! శ్రీమదాంధ్రవాణి !

సంస్కృతాంధ్రంబుల సమ్మేళనముఁ జేసి
రసమంజులత్వమ్ము నొసఁగ నొకఁడు,

తెలుఁగుఁగైతలలోన దీటుకొనినయట్టి
పచ్చితేనియలఁ జూపిచ్చె నొకఁడు,
భక్తిచేఁ బారవశ్యోత్కర్షఁ బలికించి,
ని న్నారడించు మనసిచ్చె యొకఁడు,
నవరత్నములఁ బోసణముఁ జేసి గ్రంథాళి
రచియింపఁ జేసెను రాజొకండు,
బాల్యమునుగోలెఁ గడిఁదిసంగదలపెర్మి
నెసక మొసఁగిరి, నేఁటి కిట్లసమావ్రాత
నుమ్మలిక నొంద నేల నోయమ్మలారఁడి!
ఊరడిలు మాంధ్రవాగీశ్వరీ! రయంబ!
భృంగీసముత్కరసంగీతమును బోలు
భావగీతికల పింపార ముఱయ,
నవ్యపుష్పాంజాల లలితగీతాల
సుసుస్నిగ్ధమాధురసరసులు పొరయ,
శారికాగానప్రసారణమ్ము విధాన
ముత్యాలసరముల ముసురు నింప,
నెలతోటి జిలిబిలియలిపులయ ట్లొప్ప
మాధురీరసగతుల మ్మలసికొనఁగఁ,
గెలన మంగళవాద్యముల్ సొలపు నింపఁ
జాగీతారవంబులు మానుప్రుమాయ

నరుగుఁ బెంచుచున్నార లనుఁ గుసుమములు,
శోక మొందకు మాంధ్రభాషా సుమాని!

పావనమైన యీయుదయ
భాస్కరు సూక్ష్మమయూఖ పాళికా
ప్లావిత మయ్యెఁ బో! దిగిభ
బంధుర తావకసద్యశంబు; క్రొఁ
దావి తలిర్చె మంజుకవి
తాసుమదామములందు నాంధ్రభా
షావనజాయతాక్షి! శుభ
సంతతి సంపెదు గాసి మానుమా!

తెలుఁగుపాట ౭౬

చిఱుతరంగాల నృత్యమాధురి తెలర్ప
గాన మొనరించు కృష్ణవేణీ నదీన
ఫేనహాసము నాంధ్రుల పెంపెకిలనము
చూచియే యే మెఱయుదియునుజ్జోద్యమగును.

అంత మఱచేని నీకు, వియత్తలానఁ
బూరటిల్లు చళుక్యయశోగవంబు
నన్నపార్యుని కైతవిన్నాణములను
మురుసుకొనుచున్న నెఱుఁగ వేమాఱు నీవు!

అదిగో! వినఁబడు కాకతీయాంధ్రవీర
పటహానిస్స్వానసముదగ్రస్ఫుటరవంబు,
అవి చెరసి మాఱుప్రోఁగు విద్యానగరవి
క్షేత్రతునుకలలోఁ బెలఁ బూఁత పూచి.

ఆతఁ డెవఁడో! యెఱుంగుదు నయ్య! అతఁడె
తుంగభద్రా పవిత్రతరంగభంగ
నదితటీకీర్తి సుస్వాస్థ్యము పొదలుచుండె
శారదారమ్యహాసవిస్ఫారి మూర్తి.

ఇదియె ప్రభాస్థానము, క్షేత్రము విదితమనుచు
కత్తి త్రిప్పెను ఖడ్గతిక్కన్నగారు.

నేటితోఁ గ్రుంగిపోవుఁ బాతేటిలోన
కాటమమహీశు గర్వజంఘాలవృత్త మెల్ల.

తెలుఁగుకైతల నారసిన తీయఁదనము
తెలుఁగుకత్తుల మెఱసిన పౌరుషంబు
తెలుఁగుపాటలలోనఁ బ్రతిధ్వనించు
ఇగురువెట్టెడు నాప్రేమ మెపుడుఁ గాదె.

నిమసములోనఁ జూచుకొమ్ము నానాటిగ్రు
లాంధ్రపురుషులు చెయ్యు నుయ్యాటగాని
వినఁబడుట లేదె? యాంధ్రులు విజయభేరి
కకుభ మద్భుతసంక్రాంతి కర్ణభేరి!

తటిసి వెన్నెలమీఁగడ కరఁపులఁగను
నవ్వుకొన్నది ప్రకృతి విన్నాణములను
నన్నుఁ గికురించి మొగట నున్నదియె కాని
వినఁబడుచు నున్నదో యి! నీవేణుగీతి!

చిగురుసంజలలోన దాఁచికొనినట్టి
ఈశ్వరత్వర్వానిగర్వమౌని నీదు
పోకఁ దెలుపదటే! విరహాతురిగను
నన్ను నలయింపఁ దగునుటా! సంపదసయ!

నీదు పిల్లనగ్రోవిలో నిగ్గుతేరి
నట్టిక్రొందేన విరహాపుటగ్నికీలి
కలుగు నాజ్యమై యాగ్గ్యేడఁగ! కాలుసగని
తస్య నెడ మండిదియును బహ్గలను విగప్ర.

సొబగు లల్లిన సౌమ్యాపు సొలసిసౌపు
నేణుగీతంబు రాగరసానుభూతిఁ
బెండుగు తీడమా నెన్నియు విసరరాయి
తల్లిపా ల్ద్రావినను ఖ! యశోదాకుమార!
మొయిలుతెరఁగల దాఁగుచున్నమూఁత లాడు
జాబిలి పలుంగులకు సిగ్గు సంతరించు

నాదరస్మేరకౌముదీ ప్రోదిసేసి
విరళి చీకట్లు విరియింపవే మనోజ్ఞ !

నీవు నేనును నొకటయి ఈవిశాల
మాకసంబునఁ దారల నాడుకొనుచు
మబ్బులో మబ్బులవిధాన మూఁగిపోవు
పోవుదము రమ్ము ! నాప్రణయనీరహృద్యాసుమా !

శైశవలీల ౪౮

పిల్లతరంగల ముద్దులాడే
చల్లగాడుపు వీచుచుండెను
మల్లెమొల్లల కమ్మతావులు
అల్లుకొనె నాతోఁటలో.

సందెవెన్నెల లేఁతనవ్వులఁ
బ్రకృతికామిని, శాంతిమయి యవను
నిండి తొరఁగే ప్రేమరసమును
నింపుచుండెను గొల్లగా!

భుజమునందున చిట్టిపాపఁడు
పోరు పెట్టుచు నుండ నూఁచుచుఁ
బలుకు చుండెను మాతృదేవత
తొలఁకు ప్రేముడి వెల్లువగ.

'ఏడువకు నా చిట్టిపాపా!
ఏడువకు రత్నాలతండ్రీ!
ఏడువకు నా కడుపుపంటా!
ఏడువకురా నాయనా!

ఆకసంబునఁ జూచినావా!
ఆడుకొనుచున్నాఁడు చంద్రుఁడు
మబ్బుపిల్లలతోడ దాఁగుడు
మూఁతఁ గనుఁగొను భాగ్యమా!

ముఖమునందునఁ బ్రభావనము
ముమ్మరింపఁగ మొల్లపూవుల
కమ్మనగవుల చిట్టిపాపఁడను
మఱచె దుఃఖము సగమయ్యెఁ.

తీపితేనెల ప్రాపు చెందే
చూపులను గల కమ్మఁదనమును
ఆ పసిఁడిమైతళుకు పెంపులు
ఆవరింపఁగ మెల్లఁగా.

వచ్చియును రానట్టి పలుకులు
నచ్చియును మాటలాడఁ బోవఁగను
పలుకుపలుకునఁ బాలుపొంగునవ్వుపు
టలల మునిఁగెను మాతయ్యెఁ.

'బువ్వ తిన్నా! చందమామా!
నవ్వుతున్నా వెందుకోయీ!
రివ్వురివ్వున మొగిరి వస్తా
ఆడుకొందామా! పాటలు
పాడుకొందామా!

కాళ్ల గజ్జెలు కట్టుకోనీ
మల్లెపూవులు పెట్టుకోనీ
ఘల్లుఘల్లు, మటంచు వస్తా
ఆడుకొందామా! పాటలు
పాడుకొందామా!

చుక్కపిల్లలు, మబ్బుపిల్లలు
ఇక్కడికి వస్తాము అంటే,
ఇక్కడికి నువ్వుగూడ రారా
అక్క ముద్దుచెల్లి !

లేడిపిల్లను తోడు తీసుక
లేచిరారా చందమామా !
దూడతో మాయింటిముందర
ఆడుకొందాము !

ఈవిధంబున నెన్నొ పాటలను
పావనంబౌ కొమరితతో నే
చెప్పుటకు శక్యంబు గాని
చిన్మయానందంబు నొందెద.

కష్ట మెఱుంగని అనిర్వాచ్యదయమును
క్రమ్ముకొని నానంద ముక్కటే,
తల్లియును నాశ్చర్య మొందుచుఁ
తన్మయత నొందెద.

దుఃఖమయమగు యీజగత్తున
తొంగి చూచే హర్షకందము
మాయ నెఱుంగని చిఱుతపాపల
మధురమధురసవాణియే !

దీపావళినాఁడు

౧

అదిగో! మాశీరమాత, విజయనృత్యగా
లీమనోహర నృత్యపాళిక నడించు
నాపె పదనూపురారావాల స్వానములు
కింకిణీనిస్వనంబులు క్రేళ్లు దాఁటు.
అంత గర్వము, తనదు నిప్పునాఁడు
మూఁడులోకాల లేఁ దసన్నాఁడు ధీర!
క్రూరనరకాసురుండు విస్ఫారభుజుఁడు,
నేఁటితో గర్వ ముర్వని దాఁటిపోయె.
మా భరతమాత, తనయందు మనసు నిలుప
వచ్చుచున్నది కృష్ణుని వలపులాఁడి;
ఓహో! త్రిజగత్ప్రమోహిని! ఆహరించి
నావు ప్రాపంచికపు శౌర్యనాదములను.
మధురతనుమూర్తి సత్యభామామహాత్మి
కలకుతరవారి బెడిదంపుఁగోలపుచేత
మడిసినాఁడకొ, యమరసామ్రాజ్య మెల్లఁ
గొల్లవెట్టిన యసుర, క్రూరహోల్లసితుఁడు.
క్రమసంతానకుసుమనిర్గతసురభిళ
మారుతము స్తంభితంబాయె నీక్రూరువలన

ఇంత తలం కెక్కెఁ బొంగ రేసఁ జేసి బాగు
పడిరె దిప్ప్యలక్రూరత నోడుచువారు !
మూఁడులోకాల వేలుపు, మోహనాంగ
నీలతనుమూర్తి, బాలగోపాలకుండు,
పాడెద నాఁ డప్పు డుదితసంభ్రమవికీర్ణ
మాణజగదేకనవ్యకళ్యాణగీతి !
అపుడు మాతల్లి, వీరతాభిపూర్ణమూర్తి
కరుడుగట్టిన పౌరుషస్ఫురణ మెయ్య,
పాపములు పండినవి, పరవారికోఁత
క్రూరనరకాసురాధముఁ గోరుకొనియె.
అదిగో ! చూచిరే, వియదంగణాంతరమునఁ
గుసుమవర్షము, నప్సరఃకోమలాంగి
నర్తనమ్మును బోలుచు నానందఘనిని !

౨

మీకు వినఁబడ లేద! త్రిలోకసింగారిని
యాజ్ఞ జనులార! ప్రాతరాగ సంగీతముల
మారుతాంబులతో స్నానమాడి, యమున్మ
దయ్య సిరాజనంబు సత్యాంబుజాలను!
వాఁడు పూర్వపు పుణ్యప్రభావ సత్త
మూఁడులోకాలఁ గీర్తిఁ గన్నాఁడు భళిర!
లాలిత సటీర కాంతమాలలను జేర్చి
తగులఁ బెట్టుచు నున్నారు సత్ప్రతిభ.

మా భరతమాత, తన సిరమున్నతముగా నెత్తి
సత్యభామను నోడియంగ సంపాదించి,
చూపుచున్నది కనినంత సోయగములు
చూచుతే మీ హృదయాంతరాళ్లో సంతసములు!
ఆపెకత్తుల మెఱుపు లొయ్యారి జగత్తు
నకు భయావహము కూర్చుఁ దసర్త్వముగ
విశ్వము నదించు భారతవిజయభేరి
మ్రోఁగుచున్నది హృదయదగ్గములమునను.

విశ్వమాత ౫౦

ఆశాపూరితమైన నీమధురవీ
ణారావముల్ మాకు నం
దేశం బిచ్చెడు, నీదివ్యాంగమ్మునీ
తిస్పీతు లోల్కుంగ మా
యాశల్ నీపదపంకజధ్వనితదీ
వ్యత్విక్కింకిణీనాదము
దే శోభించెడుం బండి, సంతోషము మా
ధ్వైదిన్యమాధుర్యమా !

సస్యలక్ష్మిముఖాంచలహాసరేఖలో
నీ ముఖార్చిస్సులు నెలవుకొనగ,
ఫలియించిన రసాలపాదప్రశాఖలో
నీ కమ్రకుసుమములు నిగ్గుదేర,
సిరిత తేనియరంగుపిందెపండులలో
నీదు పావిత్ర్యసందేశములు తేజ
నభ్రచుంబితమహోదారరాగ కూటములందు
నీ యుదగ్రప్రభల్ నిగిడికొనగ,
వచ్చుచున్నాము దేవి! భవన్ముఖాబ్జ
కందళితహాసచంద్రరాగములు గ్రోల
సంజలిపుటంబు లిమ్మాసి అవనిగుప్త
నిండియున్నది సేవకన్నెలకుమాలె.

మంజరి :

మా స్వధర్మము మేము మఱచిపోయితిమి!
అంతమే లేని మోహాంధంబునందు.

*　　*　　*

ఎండమావుల నీర మొండిపోయినది !
గగనప్రసూనరాగములు తూలినవి !
మాయమ్మ! నీపాదమధురదీధితులు
తేలిపోయినవి మాదృక్కులలోన
వచ్చుచున్నాము సేవానరివ్వంగ
హృదయపూజాసుమం బిచ్చుకోనంగ,
మా స్వధర్మము మేము మఱచిపోలేదు !

పినతండ్రికి ౫౧

కాలశాంగికుఁ డిట్టు లకాలమృత్యు
నాదములు చిమ్మఁబోయె, నా నాఁటిప్రోఁక
నేఁటిజన్మకు ఋణముగా పొందితిమి సుమ్ము
తీరిపోయె నీనాఁటిప్రాగ్వృత్తమంత.
నీవు నడచిన భావనామందిరమునందు
స్ఫాటికకోమలమధురహాసముల లేని
వైద్యమే లేదు! నీ వదనమ్మునందు
కళలు సంధ్యాసమగ్రరాగమ్ములనుమ్ము!
మామకీనము సంస్మృతిమందిరమున
వెలుఁగుచున్నావుగాత! ప్రాగ్దిశాస్థితాగ్ర
రాత్రి నీ నేజబంధువి రాజమాన
క్రమసౌవర్ణదివ్యరాగములు గాంచ.

మహాకవి కాళిదాసు ౯౨

ఏయమూల్యదినంబుల నీయాసంగ
ప్రేమవాహినిలోఁ గవితా మధురిమ
మారుమ్రోఁగి దిగంత గంభీరగాన
ప్రణవమాధుర్యసీమలఁ బల్లటిల్లెనొ?
క్రొత్తనునుతామ్రపల్లవ ఋతేకులను సోన
లైన యీ పచ్చితేనియ లాహరించి,
ఎంత మాధుర్యపాకము నిచ్చినావొ!
ఎంత తీయఁదనాలు వర్షించినావు?
భృంగ మెఱుఁగని తేనెతీపిని, పరిమ
ళమ్ము గ్రోలనికుసుమము కమ్మఁదనము.
తెలిసికొన్నావు నీవంటి దివ్యమూర్తి
కానఁబడలేదు మూఁడులోకాల మాకు.

సమర్పణము ౮౩

వీథివీథుల మధురలో వెదకినాను
కానఁబడ వేమి! వల్లభ కాంత! నీవు
నా సమస్తము నీ కర్పణంబుఁ జేసి
నే ననెడునస్తువే లేక నిలిచియుంటి.

అనుభవింపు యథేచ్ఛలో నాత్మనాథ!
నీ భుజాలింగనమున బంధించుకొనుము
కఠినచుంబనక్రీడల గారవించు
మింతకంటె కావలసిన దేమి? నాకు.

నీ పదాబ్జమూలంబున నిలిపినాను
నీ విపంచిక దీని సాధించుకొనుము,
తంత్రు లెపలింపు కాని గీతంబు లిచట
కలిపికొమ్ము! మహాప్రభూ! గళమునందు.

మావటీఁడును దేవుఁడే! ౨౪

సుబాపు

జగతిఁ బాలుపాఱు వస్తుసంచయము లెల్ల
నామహాత్మ్యని రామణీయకము లగును,
జంగమస్థావరం బైన సర్వసృష్టి
నాపరంధాముచూపమే యగుఁ గుమార!
శిష్యుఁ డాలించె నీవచశ్శ్రేణికలను,
గాని దానఁ గలట్టి భావానురూప
మర్థము గ్రహింపలేఁడు, పైవాని గతిని
పోవుచుండె నతం డొక పురము వీథి.

వానికెదురుగ నొక మత్తవారణంబు
సరసగంభీరగమనప్రసక్తి యెసఁగ
వచ్చుచున్నది! మావటివాఁడు శిష్యుఁ
దొలఁగు తొలఁగని పెద్దగొంతున వచించె.
‘నేను తొలఁగను! లోకము లేలుశక్తి
నుద్భవిల్లి ప్రకాశించి యొకట ప్రుగ్గు
నామహాత్ముఁడు భగవానుఁ డరయ నేను
ఈసమస్తము నాలీలయే తలిర్పు.

ఈమదేభము భగవానుఁ డేనుగూడ
దేవుఁడను; దేవుడే తను చెగడికొనునొ?

భయ మికే లని విష్ణ్వంశ ప్రతిమాన మౌం
గదలకుండెను రాజమార్గంబునందు.

చండ వేదండ శుండాభ ప్రకాండమున
జర్జరీకృత మగుచు నా రాజసుతను
ఎట్టులో తప్పరిల్లి తా లేచినాడు
గురుని పాదాంబుజంబులం గాంచ నేగ.

'ఓ గురూత్తమ! భగవానుఁ డ స్పష్టమైన
సంతోయను నామహాత్మ్యంబ నాది సాధించి
లేర అని గూఢ ఘాతుక మెసంగె బలుక'
లేచి చిరునవ్వు నవ్వె మహాత్ము డట్లు.

అగును! సర్వము నాత్మ యదృశ్యతంబు
నీవు దేవుండవా కని దేవమూర్తి
'మానవత్వమును చెప్పుఁడే నీవు చేసి
మాటఁ దప్పితి గావున మరణ మిదియు.'

విశ్వామిత్రుండు ప్రాపదగుతపో జాతేజ
బంధురోద్దీప్యమానుడౌ బ్రహ్మర్షి యగు
మహితసామర్థ్యతకూట స్వర్గప్రదాయ
సాగశీలుండగు తటీరాణి దశము గాంచె.

కవి - కవిత ౫౫

తరంగాలం దేలియాడు కేళి
తామరపూవును చేసికొనంగా
దొరయంగఁ జాలుశబ్దసుధల
తోడ గంభీరమనోజ్ఞభావపు
స్ఫురణము పొంగిపోయి తని
వోయిన పాఠకు నాత్మఁ దన్మయమగా
తరమున ముంచివైతువు సు
ధామధురాంచిత కావ్యసృష్టిచే.

ఆతపబాధితుం డయిన
యట్టియెడ చల్లనినీడలందు నె
మ్మది గనరాని నట్టులు ర
సార్ద్రిత తావక కావ్యమాధురీ
స్ఫీతతరంగమాలికలఁ
బేరిమిఁ దానము లాడి, హాస్యవి
ద్యోతితుఁడై సుఖం బతుఁడు
దుఃఖపుఁబంకము వీడిపోవుచుండె.

నీమహనీయవాణి ధర
యందుం బ్రసరించినమాత్ర ప్రమోదము లే
ర్పడెను, నవీనశోభలకుఁ
బ్రాపయి, పల్లవనవ్యుత్థానగా

శ్రామధురంపు నాథ్యులం జా
        కాటముగా వెలి దార్చు నారా! నీ
దో మనసుగ గనుంగొనెడు
        పట్టెటు నుస్కు మస్కు తోనాగే?
చింతను సంతసంబు విక
        సించుచు నుండును గర్కశోకముల
స్వాంతము వెన్నెయుంబలె న
        సంగు మృదుత్వముం దాల్చుచంద్ర సమ
స్వాంతుని తీక్ష్ణతాపమును
        చల్లదనంబును గొల్లలాడు నో!
నుంత భవత్కవిత్వసుధ
        సోకినమాత్రం గవీంద్రశేఖరా!

పద్మదళాన వీచికల
        కిసల్యమగు నీ హృదయ సామ్రాజ్యము,
ద్దే మధువాహినీస్రువస
        మృదుసుగీతులు పల్లవాంగనో,
నీమనము గనుంగ నెంగ
        నీలతల నే పుల్లదారి లప్తి
చిన్మయగీతి నర్తము న
        చించురసమ్ములు తక్క నన్యము!
అంగు నా కృతి నీ హృదయము ద్రావ్య
చిగురాకునుపోయు గింజులు నిన్నే గొంతు,

ఒకటఁ బాషాణరూపున నున్నదాని నుగుచు
తనరు నీరీతి భావనావస్త్రగతుల.

నీవు దుఃఖింతువేని భాష్పాంబువులుగ
పారకునిక స్వర్గంబున కెంతకాలముగ!
హార్ష మొంది రచింతువే నవ్వుల పూలుగా
నాచరణము స్తకంబు లోకమాంచనస్థితి.

ఆత్మఁ బంధించు శైలము లన్నిగిలిగి
స్వైరవిహృతి భవత్కవితాగనస్సు
తేలికఁ జేసెడు స్వీయమాధుర్యవాణి
భూమితలమున సన్మాతముల్ ఫుల్లమింప.

పసిపాప ౫౬

ముక్తిముఖంబు గ్రుమ్మరించు నీముద్దుపలుకు
ఘోర సంసార దుఃఖ నివారకంబు!
అకలుషిత తావకీన దృగంచలార్చి
కష్టతామస విఘాటన కారణంబు!

పదముల వచింపరానట్టి భావచయము
నలంతి జిలిబిలిపలుకులు వెలువరించి
పారమే లేని సంతోషవారిధాని
మునుగు పసిపాప ధన్యతముండవు నీవు!

లాలిత భవన్మనోహర హేలిలోనఁ
గాగితపుఁబూల దారకాగణము లనుచు
చిన్మయానంద మొందెదవు చిఱుతపాప!
వివిధదుఃఖావిలంబు నీవిశ్వమందు
చింతదూరంగఁ జేయు మానందవృష్టి.

చిగురుటాకుఁబసిమేని నిద్దంపుఁజెన్ను [illegible]ంగ
నాట లాడుము! నా వరపోలెతాంగ్రి!
తన్మయత నొంది జంగమ స్థావర మగు
జగతి, ఆనంద తాండవోత్సవము సలుప.

తేనియల కమ్మఁదనములఁ దెగడిమించి
జాలువారెడు నీవచస్సరళి సవ్య
మధురమధుసేచనంబున మామకాత్మ
భావవీచిరవంబులోఁ బల్లవించు.

ప్రకృతిశోభలో నీవు [illegible]

ఉదయాచలంబులో గదియించినట్టి
కెంపుజాయలలోన మాపు నింపెనట !
లేతసూర్యునవాంశు ప్రకాశమ్ములోన
దోబూచు లాడుచుఁ దాఁగియుంటివట !
మొగిలుపందిరులలోన ముగుదనోయగను
వెలిఁ దార్చు మెఱపుఁదీవియు నయ్యెనట !
చంద్రోదయారంభ సాగరములోని
నానందగీతుల నణఁగి యున్నావట !
సదమల జ్యోత్స్నాప్రసారముగాను
శైత్యసంపదలో వసంగు చున్నావట !
నీ మనోహరరూపరామణీయకము
నవనవానంద సౌందర్యలహరులను,
హృదయముఁ దనియించు నెసకము పల్కి
కవితను పల్కించు కల్పనాశక్తి.

ప్రళయమూర్తి ౫౮

ఇది విలయకాలమేఘమయేని నన్నుఁ
జంపఁగలదేమొ? కాని నిలింపభూజ
మాధురీసీమలందున మఱఁగియున్న
ఈ ప్రసూనసంచలనము నెటులొనర్చు?

ఇది విలయకాల బాడబమేని, నిదగ్ధ
సముద్రమును ద్రావఁగాని సుధాసాగరమున
సంతతము మెఱుఁగని గానము లల్లిచిందు
నీవిపంచిక నెటు శిథిలించఁగలదు?

ఇది విలయరుద్రనాట్యమయేని నన్ను
గజగజ వడంకఁజేయఁగఁ గలదుగాని
నాట్యకారణ హైమవతీసందర్శనాఁ
సంత్రి నొకరిని జలియింపఁ జేయఁగలదా?

పరిణతి శ్రీ

౧

దట్టపుమొగిళ్లు క్రమ్మి సన్నగ్రుడ్డగాఁగ
నొక్క రేఖగా వెలిఁ బర్వె నోసి! నీవు.

*   *   *

మఱల నుదయింపఁజేసెడు సద్గుణముల రాశి
ఎల్లకాల మీఁగతినఁ జరించు మనుజు
లీ చిఱుతవానకాఱ్వల సిదఁగలరు
గాలితాఁకున నాడునొక రివి యున్న.

తలఁచితి నెడంద నీగతి తలఁపుపువ్వుల
వేసములు కట్టు శైశవవీథులందు !

౨

కాలవాహినీ క్షుభితకల్లోలఘాతఁ
గొట్టుకొనిపోతి నిచటకు దట్ట మైన
మబ్బుతెరలోన నంశుమన్మధురకాంతి
వెలుఁగుచునె యున్నదని హర్ష పులకితుఁడను!

జీర్ణగృహము ౬౦

ఎపుడు కట్టిరో ! నాకు తెలియని మహాగృ
హంబు తాతలు ముత్తాత లందులోన
నవ్వి, యేడ్చి, పెండ్లాడి సంతతులను గని
పరువు తీరి కాలగర్భమునయాఁదు !

చిన్నతనమునఁ దల్లులకన్న ప్రేమ
మెఱయ నల్లారు ముద్దుగా పెరిగి పెరిగి,
పెద్దవారయి, ప్రియురాండ్ర ప్రేమఁ గ్రోలి,
కడిఁది వార్ధక్యభారముఁ గాంచినారు !

ఆదినంబులనాఁటి గృహంబు, నేఁడు
శిథిలకుడ్యంబు రూపఱి చన్న తరిగె;
సమితమైన జరాభార మాసహించి
భూమితలమందునను బడిపోవునో యిఁక !

నేఁడు నాగయు తసంతగనిలయమగుచు
నిలఁబడితి నేను—మాయిల్లు పలికె నిట్లు
'ఓ మహాభాగమనస్వి ! నీ వుబ్బిపోకు
కానుకొనియుంచు ! కాలసంక్రమణమేల !

అమృతకలశము నెత్తి యూర్ధ్వముఖముగాఁ
బెట్టుకొందునో పేదా? నాజీవనపు లఘువగి
చేయి కంపించి హస్తభుగీకరముగ
తొరఁగి యుర్విపై వ్యర్థమై పోవఁ గలయు.

ఆసవము నిట్టులేఁ బారపోసుకొనుచుఁ
ద్రాఁగలేని శీకరమేని, దగ్గరిల్లి
పోవుచుందు నీయాత్మముతో, విశ్వాస
గాఢనైదాఘ ఘోరశోషాగ్రములు నొంగి.

ఒలికినసుధాంబు లోలుకఁగ నుస్సునగుచు
జీర్ణమగుచుండె నిప్పుడు చగుగు నిండు
కుండలందున నీపాత్ర యుగిరిపోవు
వ్యర్థ మానేమొ? స్వామి! నాప్రాణమహిమ!

నీకృపాంబులఁ బాత్రిక నించి దేని
నార్పుకొనెద నీయుగ్రదాహంబు, లేక
త్రాఁగెదవ యేమి? శోకవిద్ధంబులైన
యీయనాథదుఃఖాశ్రువులో యనంగ!

అడవి త్రోవలో ౬౨

ఈ మనోహరవృక్షాగ్రసీమలందు
భావరాగాలు తీయు నీపరభృతంబు
త్రోవ దివ్యమరందవీథులకుం బోయి,
మలయవాయుతరంగాలఁ గలసిపోదు!

అంటిసంతస నసివాడు నలరు నేఁడు
మోసలందుఁ బరిమళమ్ములు వెలార్చి
తోడిపూవులతోడనే వాడిపోవు
ధరణి బ్రుంగిన జన్మసార్థకము నాకు!

పరిమళసనాథవివిధపుష్పములలోని
తన్మనోహరవాసనాంతర పథంబు
లందు విహరించుతుమ్మెద స్థితి నేని,
ఈ శరీరంబులోన నా కేమి చింత?

తరుణపేశల పుష్పమంజరులయందుఁ
సమ్మృతస్తనోన్నసముల నభ్యసించి
పాటుకొందును ప్రణయవిహంగిచేఁ దాల్చి
అంతము లేని యానందసాధిమూర్తి!

విశ్వనాట్యము ౬౩

ఎవ్వ రీన ర్తనంబుఁ గావించువారు ?
అంతు లేని యీకాలమునందు నిటు
మొదలుపెట్టిన మహానృత్యమూర్తి యతఁడు ?
పాలవెల్లితరంగాలఁ జిలికినట్టి
బాహుబలిమహాగ్నికీలలఁ బ్రజ్వలించు
అతిసముత్తుంగభూమాగ్ర మహాగమంబు
ఫణిఫణాచయరత్నసంఘ దస్త్రుతిఁగని
ఎవ్వ రీన ర్తనంబు గావించువారు ?
అంతు లేని యీకాలమునందు నిటు
మొదలుపెట్టిన మహానృత్యమూర్తి యతఁడు ?
అంతమే లేని యాకాశ నిర్మలాఘ
ఝన్మనోహార కింకిణీనాద మటుగ,
వినఁబడి వినంబడని ప్రశాంతిసుమింపు !
ఎవ్వ రీన ర్తనంబు గావించువారు ?
మలయశైలతటీరస్త దృశ్యనాయు
భంగములయందుఁ జంద్రదమ్ము నిరుపమాన
నవసుధాస్నిగ్ధకిరణసంతతులనుండు
మెఱసి, తళుకుతళుక్కని పొరలు గట్టి

ని యనారతోల్లాసమహో యుద్భవిస్తి
ఏ మహానాట్యరాగమో ? యెవ్వఁ డెఱుఁగు?

నేల వ్రాలిన ట్లుండెడు నింగిమీఁద
మబ్బుగోకల తెరమోడ్పు పరిగఁగియుండె
అల్లఁ బ్రాఁకిన తీవ వదనాంచలమున
రాగములు క్రమ్ము నవనిశాన్యాస్తిగాథ !

* * *

అదిగో ! వినవచ్చెఁ బాన కాంక్షాఘోషమును దెసి
నేను యానందమూర్తిని, నిఖిలవిశ్వ
నాట్యకర్తను నాదనప్రభూత
మంజులస్మేర రాగసౌరభ్యమందు
సకలవిశ్వజీవనగీతి ఆశ్రయించు !

నేను యానందమూర్తిని, నిఖిలజీవ
రాసులందు వసంతమై మోసు లెత్తు
నామనోనందన మది, వసంతసుకుమార
మధురమాకందపిథులు, సుధలు ప్రాకు
కన్నెకోయిల ప్రేమరాగాల నిండు !

అదిగో ! వినవచ్చె సంద్రపుటలలపైన
చెప్పరాని మాధుర్యపుంజీభవన్మ
నోహరానందనర్తనానూనగతులు.

దిగ్దిగంత రాళంబులం బరగినట్టి
తేనె లొలికె కమ్మమధుర గీతికలు నేను !
నీ విషాదాశ్రుకళికల నావరించి
నీవు నే నయి పోయుదు నేను నేను !

ఈమహాసర్గసంబుం గావించుమనుచుం
బార మంటదు దీనిప్రభవ మిదేయు ?!
ఎఱుంగవలె ననుకోరిక యేగి నాను,
నేను నే నయి నాలోన నే యణఁగుదును !

నాజీవముతో ౬౪

నను వీడందగదే! మనోహారి! యుగాం
తవ్యాప్తమందానిలం
బునఁ జాంపేయపరీమళ గ్రహణాన
మోహోన్మాదంబునన్ మున్గిపో
యినదాకన్ - సాగయించు నీముఖము నా
యీప్రాణవాతంబులం
దునఁ దూఁగాడెడు, నిన్ను నే విడను స
న్నుం వీడకే మోహినీ!

ప్రకృతికమనీయరుచుల నాభావవీథిఁ
బొంగిపోయెను ని న్వీడి పోవలేను!
నాసమస్తము నీ కిచ్చి నవ్యహేమ
కలశమధుగీతికలు పాడ నలపు నాకు!

నేను మాకందమూర్తిని, నీనవీన
పంచమస్వరలోభినై భావగీత
కిసలములఁ జేర్చితిని వానిఁ గసరికొట్టి
నాదు కన్నీటికాల్వలో నీదఁబోకు!

కనులఁ జీల్చెడు నేభయంకరతమిస్ర
పుంజములయందు మాయమైపోయెదనొకో?
ఈ మహాదుఃఖమున దహియించుచుంటి,
నీవు నను వీడి పోకుము! జీవధనమ!

భవిష్యత్తు ౬౫

ఎన్ని పికములు నే పాడుకొన్న పాట
లిదివరకె పాడుకొన్నవి నేస్తము! నేను
పాడుకొను చున్నపుడు గూడ పాటలోని
మంచిచెడ్డలు గుర్తింప జాలనైతి!

ఈ వసంతము గడచి నాహృదయమునీడ
గాఢచీకట్లు మూగినకాలమునను
పాట లన్నియు గతపు సౌరభము చెంది
మరలి వచ్చునేమో! నాసమాధి పైని!

జీవవాహినీచలితవీచికాతాన
మున భ్రమించెడి యున్న మనుష్యపుష్పల
తలు తిరుగాడి స్వేచ్ఛకై సంఘజాల
మెరుగుచున్నది ప్రేయసీ! సంధ్యారాగము.

విశ్వ మానవహింసించిన మహావిప్లవర్షి
కారుచీకట్లకొండలో కాలు వెట్టె!
విస్తృతజగత్ప్రవృత్తి, నిస్తబ్దదివ్య
బ్రహ్మతేజంబులోన లీనమ్మయె సఖి!

ఎన్నాడో! ... విస్మృతించితి! పిన్ననాటి
లో గతించెను! దేవతాలోకపు మధ్య
తుం డయిన వాడపు లోతె నా హృదయాంతమున
ప్రజ్వలించెను నిపుడు పాపమునగనన్న-

మాయ నెఱుంగని పాపము! మనసులోన
నాటి చెలికాండ్రు వారలతోటి సాటి
పాటలలో మాడు జగములు ప్రతియువాద్య
దేలిపోయిన లెక్కలేదే! నిజముగ!

శైశవస్వర్గ సేతలమై, శర్వరు
దన్మరుత్తుల మాసల్లైతరులలోన
నూడలందు డోలాకేళి నూగినాము!
ఏమి దేమైన నెవ్వరి కేమి లెక్క!

ఆడుకొని, ఆడుకొని, నడు మలసిపోయి
ఆతటాకశైత్యాంబువు లంది వింటి
మమృతగీతులు హృదయరాగములలోన-

మాదు క్రీడాసరత్వ సమ్మదములోన
భాగములు పంచుకొన్న యీపల్లెతరులు

నేఁటికిని మూఁడు శీర్ణసంఛిన్న దివ్య
రాగములఁ బ్రతిమర్మరరవము లూఁదు.

కనులు తెరచి సారించితి, కానబడును
మోము యని తద్దినంబు! నాయీయాహ్లాదంత
రాళనై రాశ్యబంధురనీలమేఘ
పటలిలో దివ్యదీప్తుల త్రుటియు లేదు!

నివేదనము ౬౮

[illegible]

నా భుజారత్తు నందిన [illegible]
లందు ధర్మదేవతా [illegible] ప్రమాణ
నాకు వినిపించు నన్ను నేను లోకనాథ
దివ్యపరిమళస్ఫూర్తిలో [illegible].

[illegible]

నా సమస్తము నీసన్నిధానమున [illegible]
కోమలాంభోజనీల పరిమళించు,
రిక్త మైయున్న హస్తనాళమునందు
చూపుకొందును నా జగన్నాథునకు!

[illegible]

పాలసంద్రంబులోపల నేతి నెయ్యి
అమృతవాహిన్నిధుల గంగమునుగ [illegible]
కూడుకొని యున్న నాపాట [illegible]
నా జగన్నాథపాదనీరజమునకు!

౧

ఆ భగీరథు భ్రుకుటీపీఠీభసితము
లోనఁ జంద్రమఃకాంతివల్లులు చిగిర్చె,
నాకసమునుండి భూమికి లోకనాథ
నిగ్రహానుగ్రహమూర్తి పుంజీభవించె.

ఏకపాదమున నిలఁబడి ఆకసద్ది
పాదమంజీరఘంటికాక్వణితమందు
భాసమాన నైశ్చల్యనిష్ఠాసమాధి
మాఱుమ్రోఁగించుకొనియె నోంకారఘంట

౨

రజతశైలదరీకుహరంపుటల్లి
యందు శైవత్రిలోచనస్యంది భుగభుగ
గాగ్ని కేడుగడంబలె సన్నికడల
నావరించెను బ్రళయవేళావిషాగ్ని!

గంగ చిఱుచిఱుప్వతరంగలు పొంగిపోవ
సల్లఁ జూచెను లోకలోకాధిపుండు
నారి యన్యోన్యసఖ్యప్రమరీ-చిరసంబు
లోన లోకంబు ప్రణయపిలిన మయ్యె..

శాంకరజటాటవీనిర్గస్వర్ణదీపవిత్ర
దివ్యకల్లోలములు సుధాంశుకములు గాన్న
ప్రమథలోకశాంతసుధాభాగధేయ
దివ్యగీతము లెల్లను వినవలె నిచ్ఛ.

ఆ విశ్వేశజటాటవీపథమునం
ధారోత్పన్నసాయంపు
స్వచ్ఛపస్ఫీతరవానుసారముగఁ బ్రవ
హద్దివ్యకల్లోలినీ
గ్రీవాభంగవిముగ్ధగీతికలు పాం
గ శుష్కవారాన్నికా
ప్రావ్యస్మోఘము లాశ్రయించినవి త్వ
ద్గ్రాకార్శ్యవరూపాంబులై.

నిశ్చలధ్యానముకుళిత నేత్రములను
నల్లఁ దెఱచె భగీరథుఁ డంతలోన
శివజటాజూటనిస్సృత దివిజగంగఁ
బూరితము లయ్యె నాలుగు వారినిధులు !

ఆవేలాంబరచుంబితోర్మికల నీ
వ్యద్దివ్యవీథీపథం
బావేశించి రథప్రపాతితమహా
హాకల్మషుల్ సాగర

శ్రీవిస్తారిత తైజస హర్మ్యములు రంగ
స్థలీ మహాయోగి, నీ
తాండవాద్యంబులు ఖేచరాంగనాసన్నృ
త్యక్రీడ లందిచ్చెం జో!

కపిలహాని క్రుధావిలోకనములోని
మెఱుపుతో నారిపాశము విఱిగిపోయె
శశ్వద్భోగ దేవవేశ్మములయందు
సాగరుల దివ్యదీప్తులు సంక్రమించె.

దండకాటవి ౨౦

౧

కొమరులేడి సూదులంపుటకి గాసలుమేసి
దర్భపోచలు నములుచుఁ దగిలి వచ్చె;
ఇది తపోవనమే యని యెఱుఁగఁజేసె,
శారికాకీరికావళి సామగీతి !

మావిపూఁతల మిసిమి క్రొంజిగురుల
సొగసురాగాలు కోయిల సోనఁ జల్లె,
పిల్లగాడుపు సంగీతపల్లవములఁ
బూలు పూయించె పదదిశాభాగములను.

ఆశ్రమోపాంతవల్లి గోదావరీనది
భార్గవునిపుత్రి, స్వర్ణశోభాసుగాత్రి,
పడుచుఁదనపుటాణిముత్యపుసొగసు లొలుకు
చూపుఁగోనల సుధామరందపుజల్లు లొలుక !

దండకమహీశుఁ డటకు, సంధ్యాప్రశాంత
వేళ వాహ్యాళి వచ్చెను, బాలపల్లి
వారుణచ్ఛవి బంగరుసిరులు దోఁప
అతని మాణిక్యమకుటదీప్తులయెడను !

దక్షిణాశాసమీరసుగంధములలో
కామదేవుని శస్త్రవేగములు పర్వ,

వల్లరీకుంజగత భార్గవసుకుమారి
స్వర్ణమూర్తి గైను దంపు నీక్షణము లూచె.
భృంగరాజు ఝుంఝుమ్మని పొంగిపోయి
ఇగురుఖాగ రెక్కల వాడ కోయిల ఘరింప.

* * *

ఆ నికుంజముం జేరి సౌందర్యగీతిం
బాడుకొను కాంతుఁ డందునిభావ మొందె
నెటుఁగదొ గాంఘ? తాః సస్ఫురదనూన
వీక్షణాగ్నిలోపలఁ బయనేళ యూనుచు!.

భార్గవకుమారి, వివిధవిభ్రమవిలోకి
తంబులను జూచె హరిణముగ్ధాముఖంబు
దండనిమ్నాదంబుజాతమధ్యమున యరదు
లోచనసుధాపిపాస యుల్లోల మయ్యె.

౨

ఆ మహాగ్నుల మధ్యంబునందు, దివ్య
మూర్తిమంతుండై, భార్గవముని, జగత్తు
సందుట జను లీల షరసి బ్రహ్మాండ మంత
తానమై. నిర్గుణత్వసంధాత యమ్యె

ఆత్మలో శోకగద్గదికాతిభుగ్న
భార్గవీకంఠనిర్గతఫణితిఁ దెలిసి,
అట్టుఁ గనుదోయిఁ దెఱచె తదంతరాళ
దివ్యనిష్ఠాసమాధి వేదికలనుండి.

ఊరివెలుపల ౨౧

ఇది జనాకీర్ణసంకులం బగు ప్ర[illegible]
ప్రబలాధునాతనాశాంతిస్వార్థ[illegible]
కన్నులే లేవు [illegible]
దివ్యసంధ్యారాగ[illegible]
ఒక దినాంతమునందు నే [illegible]
కేంగిలిని నా మనశ్శాంతి కల్లోలమగును.
అచటి తలాతత్ప్రకృతి మృత్స్న [illegible]
సృష్టిలోని రసోర్మిని గ్రోలం [illegible]!
అది ప్రశాంతసంవలిత మా [illegible]
ప్రమోంగు నవ్యకల్పవల్లికారాగగీతి!
కన్నులారామెత [illegible] చేలు
పాడుచుండు విశ్వంభరా[illegible]గీతి
ప్రకృతిదేవి నిద్దుర [illegible] వనుం
డేమియో మాట లల్లి సుధామ్మ[illegible]
కనులు చూడనే లేవు [illegible]గీతి,
చెవులు విన లేవు కూడ [illegible]గీతి
మానవాతీతసౌందర్య మధురిమములు
బాలలీలలు నచ్చటం బందుకొనియెను.
వినపడనిగీతిం బాడు నీకున విచిక్ర
ప్రకృతిమాధుర్యదివ్యడోలికలలోన
నెచటికో పోయినాను! నా కిపుడు తనువు
భాసిలున " చెప్ప మని ప్రశ్న వేసినాను!

స్మృతి పటము ౨౩

(ప్రపితామహులగు పెనుమర్తి వెంకయ్యగారు)

౧

నీవు మీటినవీణ కిన్నెరలు వినిరో?
చారణకుమారికలు వినినారొ యేమొ?
ఈసమాయాతవాయూర్మికాసరుణుల
నభ్రవీథిలో విసవచ్చు హార్దగీతి.

ఆ రసతరంగిణీప్రవాహముల మున్గి
అంతులేకుండ నచటికో అరిగినాను!
ఎటుల వచ్చితివోయి, యిచ్చటకు నీవు
అని యడిగినార లచ్చటిజనులు నన్ను.

౨

శారదాకుచస్రుతమధుక్షీరపాన
మత్తుఁ డైన మాతాతకమ్మందనాల
పాట నన్నీడ్చుకొని వచ్చెఁ బ్లావ్యమాన
భావడోలావిహారలాభములు గూర్చి.

అని వచించితినో లేదొ? అచటివారు
ఎంతపూర్వపుపుణ్య మోయీ! కుమార!

అని సముద్భాతకించిన శ్లాఘా వైఖరి
విస్మయామోదయదరహాసవేదులందు !

3

నీ దివ్యాననవర్తితస్మితసము
న్మీలత్తుషారచ్ఛవీ
ప్రాదుర్భావముఁ జూడ నైతి నని యే
త్ప్రాగల్భ్యరాగక్రియా
స్వాదుస్వచ్ఛమరందపూరములు నా
స్వాదింప లేదంచుఁ జిం
తాదైన్యంబు నశించె నీమధురనా
దబ్రహ్మదివ్యాకృతిన్.

నీ వెటుల యుంటివో ! నాకు నేఁడు మాఁదు
గళనిలీనరాగస్వరక్రమములందు
నందరాని సూక్ష్మాకృతి నైతి వంచు
నెఱుఁగవచ్చెను బలితంపుటిరులు విచ్చె !

నీకు మ్రొక్కెను సంతతోన్మీలితంపు
చెలిమి యైన నాకంఠరంజితరవంబుఁ
బాడుకొననిమ్ము ! నీమీఁదిభక్తిచేత
తెలిసికొననిమ్ము నీయందుఁ గలసిపోవ.

మఱచిపోయిన పాట ౨౩

కాలనిమరి నున్న క్రొమ్మ్రానికోటరమున
నిత్యరసగీతు లొల్కును పక్షిరాజు !
తన్నగున్మాలికాభర్మతామ్రదీప్తి
నాటు లాడును బాలసూర్యనవదీప్తి.

కాలనిగ్గట్టుచట్టాల తీపిఘంటములోని
మకరందస్రుతులు గాన మధురిమములు
స్వచ్ఛగంభీరజలరసస్వాదురేఖ
పక్షిపాడు పాటలలోని భావలేఖ.

ఉదయగర్భంబు వెడలి సూర్యుండు వచ్చు
నస్తమించును చరమశైలాంతరాళ
విపులతామసగహ్వరవీథులందుఁ
గడచుచున్నది కాలచక్రభ్రమణము,

ఈ సనాతనముపాంతవన్యకుజాళి
నిలుచుండు నవోద్విహంగనవీనఘనశ్రీ
విభ్రమముగ శిరోయుపచద నావిర్భవించి
పక్షిరాజు వేదనాలు వాలెఁ బరువు లెత్తె.

క్రొత్త మరికొన్ని పాటలు క్రొత్తక్రొత్త
ఎలుగెత్త నేర్చెడు! తన పూర్వచరిత మేమొ!

అతితరబహిఃప్రపంచనిఘ్యాసస్థితినుఁ
డెఱుఁగునా యేమి? హృదయనిర్ఘరగానంబు.

ఆ పులుం గేఁగి పోయిన నట్లె పోవు
నది యెటుల కూఁత కూసిన నట్లె కూయు
దానితో లోకమే సమస్తము నటంచు
వెఱ్ఱిపడిపోయె! పాపము! విహగరాజు!

ఆసరస్సు, తత్సవిధకుంజాంతరాళ
కోటరంబు, పుల్గులతోటి నాటిచెలిమి
ఆ దిశాంతపుంజీభవదంధతమస
రాసులందు విస్మృతిఁ బొందె నాసమయంబు.

అతి సముత్తుంగపర్వత ప్రాంతములను
విస్తృతపయోధితట మహీవీథులందు
బహుళసత్త్వసమాకీర్ణగహనములందుఁ
గ్రొత్తచెలికానితో తిరుగును బులుంగు.

తప్పివచ్చెనో యేమొ? పతంగరాజు
తనదునాదిమవాస భూతలముఁ జేరె
నాపుడమిఁ జూచినంత పూర్వాధిగమ్య
దీప్తసౌఖ్యానుభూతులు తెలిసివచ్చె.

స్వప్నవీథుల భావసంచరణమట్లు
తదనుభూతసౌఖ్యంబులు తరలివచ్చి

ఘోసలోకపనింజరింపంగఁదోఁచగ
మఱచిపోయిన తనపాట ముసువు తెలిసె.

గళము సవరించి చిపురుఁబోఁక్కింపు తేనె
నాఁక లైనపాటలు పాడ వాంఛ పుట్టి,
పాడనేలేదు! హృదయము నగిలిపోవు
సంతపట్టు యత్నించిన నైనఁ జుల్గు.

పాటఁ బాడద నను! నోట మాట రాక
కనులఁ గన్నీరు 'గిరగిర' కార్చి కార్చి
పాడనేలేదు పాట-పావము పులుంగు
అలసిపోయెను! దుఃఖము కలసిపోయె!

ఎదురోళ్లు ౨౮

పూవుం దేనెలసోన లింకునో? భృశం

బుక్ బాలసూర్యప్రభా

శ్రీవైశ్వానరసామి ధేనులకు సు

ల్లీనూత్న సౌరభ్యముల్

పోవక్ పొంగిలునేమొ? వాయువని సౌగంధా

ప్రాద్గ్లి ని స్వేచితిక్

భావానందలసద్రసప్రసరలో

భ్రభ్రామ్యదిందిందిరా!

ఒకనాఁడు

ఎవ్వరో? నే నెఱుంగను ఇంతవఱకు
కార్శ్యమూర్తి పలితకేశకాంతుఁ డగుచు
వచ్చిన జర్ఝరితాంగిలో వచ్చినాఁడు
వీథివెంబడి.........

కొన్ని దినములు నీతోడుగూడఁ బ్రాణాయి
నీకరంబుల గంధ మందికొనినాఁడు!
తన్మృదుస్పర్శ మార్దవములోని
మధురిమరసంబులో మేను మఱచినాఁడు!

కొన్ని దినముల నీతోడు కుంభినీత
లాంతరాళభాగ్యభోగ్యములు నెల్ల
ననుభవించిన సన్నివాసుఁగను...

అని హృదంతరమ్మున నాస్ఫురణఁ దోఁచ
కనులు 'గిరగిర' స్రుక్కులు తోనికి తిరుగ
రక్తమూలాలు పద ప్రయాణ్ణలింగ!

ఎన్నినా ళ్లాయె నీవు గతించిపోయి
నాఁడునాఁటికి నీస్మృతిగూడ లేక
మామనంబు లైహికచింతలో మునిఁగి
కుమిలిపోవుచున్నది-కుపిత మైన
కాలపురుషుని శాసనఖంగంబునందు
లీన మైపోయి, మాకుఁ గల్పించినావు
ఈ మహాదుఃఖభారము భరింపలేము !

ఇంతలో నెంత జరిగిన నేమి చేయఁ
గలము కన్నీరు కాలువల్ కట్టి పొంగి
పారలునే కాని, యీదుఃఖభరకృశాను
నార్పివేయంగలేవ, యే మందు మయ్య
ఈ మనోహరమూర్తి నగించు దివ్య
శాశ్వతసుఖానుభూతి యుత్సంగమునఁ జ
నయ్యయో! నీవుజీవితమందు సౌఖ్య
సర్గకడకు సమీపించి, చండవాత
పోతములలోనఁ జలియించిపోయినావొ !

ఆ కుపితరాగభావములందు వహ్ని
యేమి చేయఁగలేదు!-దహించి చేయు

నీజగంబులు ప్రేల్చెడి నింతవనను
దాని గెలిచిన యోగసత్తములు లేరు !

ఏ యనూహ్యపథంబులు నెనరునుండి
యస్పృహ పరుగిడి వచ్చునో యెఱుగలేని
ఆ క్రమభాగ్యదవవహ్ని-దయాపగీత
లోకరక్షకు నెపుడు. వల్లువలె పార
ఎంతటిదియమాయకుప్రన్నమాహృదయమందు
మండిపోవుచు శోకధూమములతోడ
నీ స్వరూపము ధావశ్యనిస్తులావి
మోహపంబులు వెలుగులు బాహిరిల్లు.

ఏమిలాభము? హృదయాన నింకరాని
శోకలహరీతరంగముల్ ప్రాకులాడు
అవలిగట్టు పరుగిడి యెవరిపోవు
వాని బంధించు సామర్థ్యమగాని మేటి?

ఏ కురంగము కనుమనా, కరాంత
శాంత బాష్ప ప్రసార సంప్రసారమునకు
నింత నిరీకంపుగురుంచు నిరించి నీను
భక్తులను కాచు నందను మరణాలు లేరా?
మాయచే కప్పబడి జగన్మంగళమున
మానవగము సెందమెరుగా దుస్వప్నము గాగ ము

నీ విలోలశరీరంబు నేఁగుపదము
మత్సరంబులు బానిస్తో మాయ ముగదు.

ఏ యనంతలోకంబుల నీవు, శాంతి
గీతములు పాడుచున్నావో! గేయమయిన
స్వఃపురీ దేవకన్యకా స్వాదురాగ
వల్లకీగానమధురిమ పల్లవింప!

ఈ జగత్తునువీడిన నీ యమూల్య
జీవమూర్తికి శాంతి రచించుగాక!
హృదయవహ్ని స్రవించిన యీ విషాద
బాష్పదామములందు నా భావమూర్తి.

విశ్వలీల ౭౭

ఎంత పెద్దపొలంబు? ఎంత చక్కనిది!
ఎంత నన్నుగా మెలిమియుంచెనా యందము
ఒకమాటు చీకటు లుబ్బి పొంగించు
ఒకమాటు తేజస్సు లుజ్జ్వలించు!
ఓ పంటకారీ! ఓ కృషీవలుండ!

ఇంత చక్కనిపొలం బెవరిదో సెలవు!
తొలకరివానలందున నొక్కనాటి
ప్రకృతి సాక్షిగ దాని పాలించి పెంచి
కలుపు కత్తుల గోసి మురిసిపోయెదవు!

మరల నాటెదవును, మాటిమాటి గోసెదవు
ఏమిటో? యీ రహస్య మేమిటో గాని!
ఎంత పెద్దపొలంబు! ఎంత చక్కనిది,
ఇంత చక్కనిపొలం బెవరిదో సెలవు!

అజ్ఞాత పరిణామము ౭౮

సంజమబ్బులలోని సౌవర్ణరేఖ
సంజగాడ్పులలోని చల్లదనాలు
అణఁగిన నాహృదయంపు మర్మములు
సెలయేరువోలె గీతులు ప్రవహించె !

ఆనందమందిరశ్రేణికాశింజ్య
మానవాయూర్మిగీతీనృత్యములకు
ఆనందసైసంచికా నినాదంపు
రాగిణీ మూర్ఛ స్వరక్రమంబులకు
నెలుఁగెత్తి పాడితి నేదియో పాట !

అంతంబునందు నే నాలపించినది
గద్గదభుగ్నశోకస్వరం బయ్యె !

తీరరాని సంబంధము ౭౯

నన్ను విడిపోవ నీవు నా సన్న దివ్య
మూర్తులకె తప్పనదిగాదుపో! అప్రాప్త
మైన యేకతేజస్సున కాన పుట్టి
బహుళరూపసంకీర్ణతాపదవిఁ జెంద.

నేను పరిణామరూపిణి, నేను విశ్వ
నాట్యమంజీర కింకిణీనాదగతిని.

కడలి జగమెల్ల మ్రింగి తాఁ గడుపులోన
దాచుకొనుటకు నాశతోఁ దాండవించు!

నేను నిను వెంటఁబడి వత్తు! నీవు వద్దు
పొమ్మటన్నను నే రాకపోనుసుమ్ము!
ఇది మనకు జన్మసాహస్రపదమునందు
నడచి యనుగమించుసంబంధబంధనంబు !

అశరీరవాణి ౨౦

ఒక నిశీథివేళా స్వప్న ముద్గమించి
నన్నుఁ గొనిపోను ఘనసానంగానసమూహ
కిన్నెరలువోలె వెలుఁగు చెంగల్వసదము
లల్లుచుండిరి నవ్యదివ్యవ్యాప్తములు!

పోల్చుకొంటిని వా రెవ్వరో స్ఫురద్వపుందు
పరిచితులువోలె నాకుఁ గన్పట్టినారు!
కరుణచేత నాద్రియింతురా ననుఁ గొంద్రు
మేళవించు వీణియను వాల్మీకి యోము!

మున్ను తాఁ బస్తబన్నముల్, మునసి ప్రసాద
రాజుకూతురు వెలుఁగు భాగ్యపున్నగేడు
సొగసుదనముం తిక్కనసోమయాజి
తోడ వేణి విదిర్చి నందురుచుఁ బలుకు!

అతఁడె కాంబోలు! కాశ్యపుఁ డత్తవారి
యింటికి శకుంతలమ్మ పంపించఁ దలఁచి
మానవప్రేమ మాధురీమర్మ సుధలు
హృదయ మవిసిపో! యెలుఁగెత్తి పిదుకుచుండె.
దీనలై యున్న గోపికా దేవతలకు
భక్తిలోపల రక్తిలోపల వెలింగి

కనఁ బడి కనంబడఁడు వేణుగాయకుండు
ఎంతపని చేలలగువారి పంత పెట్టె?

ద్యోతమానమాధ్వీఝరిణీతరంగ
విఖ్యాతిరాజహంసీగరుద్వేల్లసములు
పోతరాజు, మాహృదయాల పుణ్యరాశి
అమృతకలశము తెచ్చినాఁ డదిగో!....

ఆకృతులు లేని యీవిహారావసథపు
ఎల్లలందు నెట్టుల పది యించు నౌర!
కాలమును దాటి మ్రోఁగు శృంగారగీతి!
పాంచభౌతిక దేహసంబంధ మేది?

మానవనిసర్గమోహోన్మాద మేది?
మ్రోఁగుచున్నది కాలతమోనిశీథి
తీరములు లేక యీయశరీరవాణి!

మఱువఁబోకు ! ౨౧

నేను నీ నవ్వుయొక్కయింటి ప్రేమ ప్రేమను
చూచి నీదయ నిన్నాశ్రయించినాను !
మానవానేకసుఖదుఃఖసన్నిగళములు!

ఓ ప్రపంచమా! నేను నీయుగ్రమహా
తాండవం బన్న హృదయమును తాకించుకొని
నెంతగా నవ్వినానో! నా కన్నుమూస్తి
దుఃఖములు మూగినను నీదృష్టహాస
దివ్యవీచీపరుత్తుల తేలి పోయి
రాని స్వప్నములట్టుపోవంగఁ ద్రోసి
నానోకి.

నీవె యెఱుఁగుదు, నిజముగా నీకె తెలియు
మఱచిపోవకు! నాజీవతరంగేళు
శ్రావణాంబుదవిద్యుద్వారాస్రవంతి
లోన లీనం బయిననాఁడు నేనుగూడ
ఎప్పుడో నీయమూల్యవాహినుల మునిఁగి
పోయినా నని జ్ఞాపక ముంచుకొనుము !

నాతరళదీపికావలన్నస్వరోచి
ఆయఖండమునందు తా సంగ మొందు
నాఁడు నను విస్మరించకు !

నేనుగూడ నీహాసములోన మునింగి
నేనుగూడ నీదుఃఖములోన నీంది
నీకు సమభాగి నైనాను!

నన్ను మఱవకు! నేను దినాంతసాంధ్య
రాగరక్తిమ మబ్బనై నీఁగునాఁడు!

వరూధిని రాత్రి

ఆఁపఁగరాని యౌవనపు

టాశల పొంగులు రూపుమాపి సి

ద్ధ్యాపరమార్థపుంగథఁ

యందు లయించుట నిన్నుఁబోటికే

రా! పెఱవార లేరు గల

రా? యిటువంటి నిరాగనివేదనా

తాపితదేహావృత్తి మధు

తాండవలబ్ధిఁ బ్రతీకరింపఁగన్.

ఈమొలజవ్వనంబు నిటు

లేటికిరా? దురవస్థలందు వా

లాయము వ్యర్థపెట్ట దబ

లాజనపీనకుచోపగూహనా

శ్రీ మొనలారు ప్రేమ విక

సించిన పూవులతావి తీపికిన్

లే మొలఁదేఁటివోలె తర

లింపఁగ లేవటరా! మనోహరా!

ఎఱుఁగఁగలేవుగాని దివి

మెక్కడ, దేవత లెక్కడోయి నీ

తరుణవయోవసంతమునఁ

దాండవ మాడెడువార దేవతల్,

పరిమళోద్గార సుమను
ఝంకరవిధుల దైవలోకముల్

[illegible] యుష్ణతన్ మునింగి
పోకు! దినసుఖలబ్ధి కోసమై.

ఈసువుల వీచు వాయువ్రలి
హాసటి మంథరసుందరాధ్వముల్

త్రిపుంజకోప లైన యొంగ
సేటులపాట లి వెంగముగ్ధముల్

ఓ పరమాద్భుతాకృతి! న
వోదయమన్మథమన్మథా! యిదే

రా! పికగానపంచమవి
రావ మి వెంతటి మోహనంబురా!

ఎంతటి సాక్షిగుంపు మధు
రించిన నీ సుకుమారలీలలం !

దగపటి కొర్కెశత్వ మిది
ముట్టులు వచ్చినదోయి! సౌభగా

[illegible]ముగము లైననీ పెడంద
కన్నులు నింతవిరాగ మేల? కా

సంగ సరస్మితావధు లె
సంగిన వెన్నెల లాంగిపోవునా ?

ఆసకు లోఁగి నాహ్లాదయు
మంత చలింపఁగ నోరు విప్పి నా
వాసము గోరుకొంటివి, తగ
వా! నను నాఁడుడిచేసి పోవ నా
యాసము చూడు నాకుపను
లాఁగక యెట్లు చలించుచుంటినో
మాసర మైన నాహ్లాదయ
మాధ్యము సర్వము మ్రోఁగు చేట్టితిక్.
పోవుచునుంటివా!...... యిదిగో!
పోవలదోయి-భరింపలేను మా
ఖావిల మైనయీ బ్రతుకు
నాస్యము నొక్కటి చూపి పొమ్ము నీ
మోవిని పూచుచిర్నగవు
మోసల వెన్నెల గాయనిమ్ము! అ
య్యో! విధి-పోయినాఁడు...హ్లాద
మోత్థదవాగ్ని నింకెట్టు లాఁగుదున్!

‘ ముక్తాంబిక ’ యనునాటకమునుండి

పద్యములు

౧ – ౨౩

చదువరులకు

‘ముక్తాంబిక’ యను నాటకము నుండి పద్యములు, అను నీ పద్యములు మాత్రమె, కవిరచనలందు కాన్పించినవి. ఆ నాటకము కాన్పించలేదు. బాల్యమున వ్రాసిన ఆనాటకము తరువాత కవికి రుచింపకపోవుట వలన, అందలి పద్యములు కొన్ని సంగ్రహముగ నుంచి, తక్కిన భాగము చించి పారవేసి యుండును.

ఆ శీ స్సు ౧

శ్రీసంపాదివిలోకనప్రభ నా
స్త్రిం బాసి, భక్తావళీ
త్రాసంబుల్ హరియించు నెవ్వని నితాం
తం బైన వాత్సల్యలీ
లా సామర్థ్యము గోపికాహ్లాదయా నా
ళ్లభ్యం బౌనం ఓను, స
ర్వేశుం డాయదునందనుండు మిమ్ముఁ గా
ర్మిం బ్రోచెడుఁ గాన్పుగన్.

సనికృపార్ద్రదృక్ప్రభ
యింప దురంతతమస్సమూహముల్,
కానఁగరాక పద్మ్వలిపఁ
గామితముల్ తగఁ దీర్చునేని నా
మానుగతాచ్ఛ శోభలు ని
రంతరరక్షకుఁడౌ మహేశసం
ధ్యానవతాండవధ్వనులు
తార్చెడుఁగావుత! మంగళాంకముల్.

వసంతము ౨

మన్మథజ్యాఘోష మదిగో!
మలయుచున్నది దిక్కులందున
సమద పుంస్కోకిల సుగీతుల
నమ్రాతతధ్వని గ్రోలికెన్.

చివురుదొన్నెల తేనె త్రావిన
అవిరళభ్రమరావళులవే!
కవికుమారుని భావవల్లిక
రవము లందిచ్చున్!

తూఁగి పొంగిన నామనస్సున
రాగ మదిగో మలఁచుచున్నది!
ప్రోఁగువడిన వసంతమల్లీ
పుష్పసౌరభముల్!

విధి 3

ఎప్పటికి నేమి సిద్ధించు నెట్లు జరుగు
దీనిఁ గనుఁగొన లేము గదా సరిగ నెపుడు,
తాన సకలమహాత్ములు తానె యనుచు
వగ్గలంబుగ గరువము నందుఁగాని.

దైవకృతములు తెలియ దుస్తరము లగుచు
నిముసమున జరుగఁబోవుదాని నెఱిఁగియుఁగను
లేము దుఃఖతరంగాలు ప్రాముకొనునొ ?
హర్షమారుతక్రీడలే అల్లుకొనునొ ?

వందిగీతము ౮

అహ! సంధ్యానవమాధురీమయ విహం
గారావముల్ దిక్కులం
చివురించెన్ జరత్ప్రభాకరనవ
ద్భాస్స్తోమముల్ చెట్లకుం
గవియుం బంగరునీరు వోసెడునుబో!
కామానుగంబుల్ పోరిన్
యువతీలోకము బాధవెట్టినవి తే
కుండన్ మృదుస్ఫీతముల్.

గ్రీష్మము ౫.

తరుకోటరంబులం దణఁగిరో పక్షిగణము
పులుఁగుమూఁకలు కులాయంబుల డాఁగె,
వేఁడిమిపోఁడిమి ప్రబలి కేఁగ వనములను
క్రూరసత్త్వభయంకరాకారవనములు
ఎండమావులు మోసగించుఁ బ్రయాణికుల
లాఁడువోవఁగ నుండు నశ్వగణాళి
ఎండకు శోషిల్లి హంసంపుఁ గళలెల్ల
పానరాసి సెలప్రాంతంబులఁ గనుమలు,
నలుసు సినాఁటి మధ్యందినార్కుఁ డదిగ !
వేఁడినిట్టూర్పు లొలుకుచున్నాఁడు గనుఁడు
ప్రళయకాలభయంకర ప్రకటనముల
లోకమును నెంతయో వ్యథాలోలము సేయ.

తాళఁగాలేము ! ప్రోత్థిత తాపదీనాంగ
సంజాతకీలికాసంఘములను,
ఓపఁగాలేము ! నురగప్పు త్వంగదంధ
ఘోర వాతూలప్రసారములను
సహియింపలేము! ప్రోజ్జ్వలదనూనఘన
తర్షపీడాసముద్ధతి నోర్వలేము

ప్రణుతింగాంచెదము ! శుంభత్కాంచనస్వామివల్లి కా
నిర్గత స్వేదవార్ధి నయమునను
వేగసంకంపమున్ముగ్ధం ప్రోత్సుకయ్యా !
ఉగ్రరూపము చాలించి యొప్పుమయ్య
శతసహస్రార్క సమానస్ఫూర్తికాన
జాత నీరేజవర్తి ! ఖద్యోతమూర్తి !

మనుమసిద్ధి ౬

ఎవ్వానిమకుటసమిద్ధసూనాళిశౌర్యంబు
పటలి శాత్రవవ్రాతముఁ బ్రణామభీతి
ఎవ్వానికీర్తి వాహినీస్యందరోర్మికా
(రానముల్) దిశలఁ దురంగలింగా
ఎవ్వానిపేరు సాహిత్యవీథికలలో
సౌవర్ణరేఖలు సంచరించు
ఎవ్వానిదాతృత్వ మినసూను హసించి
బలిని పాతాళమున కంపుచుండు,
అతఁడు మతిమంతుఁ డమితశౌర్యంపుమూర్తి
రాజమాత్రుఁడు! శ్రీమనుమరాజు, ప్రభుఁడు
శాత్రవాళిమదేభపంచాస్యసింహ
నిర్గతోజ్జ్వలమహాకీర్తి వర్తమూర్తి!

ప్రణయబాష్పము ౮

కరుణయును బ్రేమమధురిమ తొరఁగుమీఁద
కనుఁగొందు నింక నన్ జూడఁగలవా దేవా!
నా మనోనాథ! నీచరణ ప్రదేశ
మీయుటలె కెంతయోఁ బవిత్రాయతనము.

తనివి వోవఁగ మీముఖంబును గనుఁగొన
వ్రాయఁగాలేదు దాత, దుర్వారదుఃఖ
సంవలితమైన నను వరించంగ మీకు
నేమి యొనగూడెఁ సౌఖ్యసుశ్రీమధురిమ!

నామనస్సరసీజమిత్రా! మదీయ
ప్రణయశోభలు నిపు డెలర్ప నివి యున్న!
నచ్చు జన్మాన నీప్రాణవల్లభనయి
నీకు నెఱపుదు హర్షాతిరేకగరిమ!

దీనాంజలి - ౮

లోకంబుల్ జనియింపఁ జేసి నశియింపన్
లోకప్రభల్ మీరఁగా
శోకన్ ద్రోచి హరింపను సిద్ధయుగా
జ్వాల్, బాలసూర్యప్రభా
ప్రాకట్యంబులు మేలిమై యెసఁగనా
బా! నన్ను జంపంగనే, కా
ళీ! కళ్యాణి నమో! నమో! మనుమని నా
లిం గొల్తు నీపాదముల్!

క్రూరుండౌ మహిషాసురాఖ్యమునిసం
క్రోధాగ్ని జ్వాలఫాలిని, మ
స్ఫారప్రోద్ధత హేతిఁ గాలుపురికిన్
బంపించు, నీక్రోధధా
వారంభంబులు నేమి గాంచెనొ? రోగ నా
పై జూపఁగా నొప్పునే!
కారుణ్యామలవిస్ఫురన్నయనరా
గచ్ఛాదితాఘావళీ!

అవనిఁ బిచ్చుకపైన బ్రహ్మాస్త్ర మేయు
శౌర్యజృంభణ మేల? అస్మచ్చరిత
మును గొనిన నేమి ప్రార్థించు ముక్తిదంబ!
క్షమగుణనికురుంబ! శ్రీకాళికాంబ!

కష్టసుఖములు ౬

జన్మభూమిని బహు కష్టసంచయములు
సౌఖ్యసుశ్రీకరంబులై సాగిపోవు,
ఇతరభూముల సౌఖ్యసంతతులుగూడ
దుస్సహాధిబాధాయుతాందోళనములు !

పూట గడువని నిరుపేద పుడమియేని
మాతృభూమినిఁ గొనడు ఠీవింపుభేరి,
అది పరబ్రహ్మదివ్యరూపాతిశయము
అచట నమృతపయోనిధు లావరించు!

చెట్టు ౧౦

నేను అనశ్వరస్థిరముగా నుండియు నేని
ఫలపుష్ప వృక్షశాఖాగ్రము మనోహరము నగుచు
కిసలకుసుమావళీ ప్రశోభమానమ్మౌ నగును
తేటి ప్రశంసనినాదపు ఝంకార మేమి ?

సంగ్రామము ౧౧

పొరలి మాత్సర్య మడుఁదలోఁ బొంగుకతన,
ప్రజల క్షేమాభివృద్ధులు సమకూరావు,
హృదయ ముద్యానఁ గడిఁది లయింపఁబడునొ ?
దాని కితర మిం కేమియుఁ గానఁబడదు !

చిఱుతపాపలఁ బెంచుచు ముగుసుకొనడు
తల్లు లెందరు దుఃఖసంతప్తులో కద ?
ఎన్ని సంసారములు ధర నీఁగునో కో— !
కటకటా ! సంగరంబు దుఃఖప్రదంబు !

పెనచు ప్రేమముడిలీవఁ గట్టినఁ దలిర్చు
జవ్వనులకమ్మఁదనము లేజాడఁ జనునొ ?
మూఁడుకాళ్లముసళ్లక్రమ్ముకొను దుఃఖ
భారమున కంత మెచ్చట సడఁగు నేమొ?

జనకుఁడును సోదరుఁడు బంధుఁడు ననుజుఁ డేని
కానఁబడఁడును భయదసంగ్రామవీథి,
ఎన్ని కోర్కెలు కిరవు లీయఁబడ లెన్ని
ముగిసిపోవునొ మాత్సర్య మొగసికొనునొ ?

సాయంతనము ౧౨

సమసిపోయినది! ప్రశాంతభాస్వద్ఘృణీ
జాలసాంద్ర రాగాలయంబు,
అంతరించినది! విహంగప్రణీతగీ
తారావ మాధురీస్ఫారకంబు,
తలఁగిపోయినది! శాద్వలము పరిప్రీణిత
గోపకవేణుగీతాపఠనము,
ముసురుకొన్నది! దైన్యముగ్ధావిలోచన
స్వాదురాగమ్ము విషాదరేఖ,
అదిగో! వినబడుచున్న దేవాలయమ్మున
మారుమ్రోఁగెడు దివ్యఘంటారవంబు!
లలితవెన్నాతరంగ నర్తనములోన
సాంధ్యమోహనగీతముల్ సంతసించె.

సమాగమము ౧౩

నాసర్వస్వమ నైననిన్ను విడి సం
తాపానలజ్వాలికా
వాసంబుల భోనరించుచుంటి నిఁక స
ర్వాత్మ్మంబు విశ్వేశు నే
వాసాంగత్యరతిన్, విదీర్ణహృదయ
ప్లావ్యాస్ని రాశాంక వీ
చీసంతానితమారుతాళి నిట ఘ్రా
చెన్ నాతలంపుంబువుల్ !

నీ కనుదోయి నిండినప్ర
ణీతమనోహరరాగమాధురీ
శ్రీకముఁ బాసి నాకనులు
గ్రీష్మనదింబలెఁ నీదురాకకై
చకోని మారు చూచెదును
చంద్రగలువల్, పులకించునీదు నే
త్రాకలితాచ్ఛశోభ లన
యంబుగఁ జూపగనిమ్ము కోమలీ !

సంగ్రామము ౧౪

కరుణ సుంతయు లేక సోదరుల, తండ్రి
తనయుఁ డను భేదములు లేక నిను నుగ్రాం
కర్మతను జంపు జీవుల మర్మభేద
ఘోరశస్త్రాస్త్రనిహతు లవ్వారిగాఁగ!

నేఁడు నక్కలు కుక్కలు గూడి విందు
లారగించును నీదయూఁగారవమున.
భూతపైశాచికాళి విస్ఫీతరీతి
సంతసించును నీక్రపాంచలములందు.

సలలపలెఁ బారు నెత్తుటేఱులకుఁ బైని
ఘనశవకళేబరములు నౌకలును బోలెఁ
తేలియాడి కృతాంతునాభీలమహిష
కంఠఘంటారవము వినఁగలవు నిజము!

ధర్మదేవి నిన్జూచి చింతఁ గమించు
నీవు స్వేచ్ఛాపదంబుల నెగడవచ్చు!
మొలయుకత్తులలోఁగల మురియవచ్చు!
నీయదృష్టఫలంబు పండినది నిజము!

అదిగో! వినవచ్చుచున్నది ఘోరారావము
ప్రళయభైరవనటపటహనిస్స్వానము
కరుభము ల్లేభకర్ణయుగ్మములగుచును
చెవులు పుట్టను బెడిదంపుఁగనాళ సచ్చి!

కలికుత్తరవారి కేలుతామర గదించి
కౌలిఁ బూజింప ఖడ్గతిక్కన్నగారు
మనుమసిద్ధినిఁ గూడి వచ్చునని పోలు
నరయుచున్నాఁడు గణనాథుఁ డరయ గనిరి!

కోమలి గట్టు

పాం:తిజనమ్ములమనము గ్రొంబూవుపోలె
సావ్యము చిప్పిల్లుబోలె నైర్మల్యధేను
కాంచితస్నిగ్ధనవనీతమట్టులు మెత్త
మనములకు మెత్తదనముగ తార్చుమందు

ఉద్బోధము (౧౨)

అతిశరాళాసిధారల పరిచయంబుఁ
జేర్చినవాఁడు! శోణితార్ద్రవర్ష్మ నోక్ష
విజయలక్ష్మిగళంబున వేయుఁడయ్య
మత్తకుంభీంద్రముక్తికమాలికలను!

ధర్మదేవత నేఁడు యుద్ధంపునేల
నాట్యమాడెడుఁగాపుత! నవ్యపాద
కింకిణీప్రాంచదారవకీలితంబు
దానితో పాపమెల్ల నధఃపతితము!

కాలగీతము ౧౭

క్రమ్ముకొని వచ్చునిశాతమసమ్ముగాఁగ
గ్రమముమాంహాససాంధ్యరాగము హరించి
కాలశాంఖికుఁ డదిగో! గీతాలు పాడు
కీచురాళ్లరవంబులోఁ గీలుకొలిపి.

అదిగో! జ్వాలలు లేచి వియత్తు నంటు
లాలితపటీరకాష్ఠమాలలఁ దవిల్చి,
వీరరసమే కరుళ్లుగా మారినట్టి
ఈమహాదంపతిశ్మశానము నే మనందు!

అదిగో! జ్వాలలలోన వియత్స్రవంతి
కాతరంగసుశీతలస్ఫీతి యదిగో!
దేవగీతాలరవళిలోఁ బ్రోవుపడియు
మారుమ్రోఁగెడు దివ్యగంభీరభణితి.

భళిర! సంతానవాటికాతలమునందు
విరులఁ గూర్చిన సొబగులసరులు పేర్చి
నేయుచున్నారు వారి గ్రైవేయకములు
అవియు సుమనస్సముజ్జ్వల మై వెలుంగు.

ఆవిశాలాంబరంబున నరుగో వారు
పోవుచున్నార లంబుదపుంజవమున
వారికీర్తిపయోదమంద్రారవములు
పాడుచున్నవి తీయనిభణితు లల్లి.

ఖడ్గతిక్కన ౨౦

తావకపరాక్రమక్రమత్వములు చూచి
చలన మొందెను మూఁడు విష్టపము లదిర!
నీ మహీశుని హృదయనిర్నిద్ర మైన
ప్రేమవల్లిక మాత్రము పెగులలేదు!

కాలనిహతిని బశ్చిమాశాలయమునఁ
బడెడు నోచండభాస్కరా! భళి! త్వదీయ
తాపదం బైన చండప్రతాప మదిగో!
మ్రోఁగుచున్నది పులుఁగులరాగహారి!

మాతృదేవి

(An Elegy)

అంకితము

శైవభక్తిపరాయణురాలగు

తల్లిగారికి

(౧౯౨౭ మార్చి నెలయందు విరచితము)

మాతృదేవి

(An Elegy)

అంకితము

శైవభక్తిపరాయణురాలగు

తల్లిగారికి

(౧౯౨౭ మార్చినెలయందు విరచితము)

౧౨ శ్రీపూజ

జన సమ్మోదాది గళించిపోయె భవదా
యున్సంఙ్క్యాణాంగణకా
రకరాళాస్యములో నిలీన మయి, తీ
రంబోనిహ్వాస్మర్త్నశ
స్త్రశలక్ గాయము చేసి నీబ్రతుకు రా
త్రీనిలిమారాళకై
తికమున్ విప్పచు మృత్యునర్తనము మ
జీరమ్ము శబ్దించినన్.

స్మృతిపథమందుఁ దోఁచడు న
శేష.జగమ్ములు సంధకారమై,
గతిగమనమ్ము లేనియొక
కాఱడ నైనభయంకరంపురో
జతికరుణమ్ముగా, హృదయ
మంత విశీర్ణముగాఁగ నేడ్చె, నో
ర్చ తిరిగి యూరడిల్లుడు వి
శీర్ణశరీరపుదుర్బలమ్మునన్.

ఘనమున్న దట్టిదివ
నమ్ము నమోనమంత్రగ

ఙ్గాపులకితభవస్మరణా

    రాగము పాడు దివాంధగీత, సం

ధ్యాపతనమ్ము వేళ నిః

    శబ్దాంతరమనస్సులు చుట్టివచ్చి యా

శాపరజీవలోక హృద

    యమ్ము నగాథములోన దింపినన్.

ద్వాదశినాఁటి రేయి జల

    దమ్ములు మూఁగి సుధార్ద్రచంద్రికా

మేదురవీథి నెప్పు డల

    మెన్, తలపోఁతలఁ దాఁటి నాఁడు శూ

న్యోదయదిక్తటమ్ములను

    ఒక్కతరిన్ బడిపోతి, జన్మజ

న్మోదితపుణ్యసంచయము

    లొక్కటికొక్కటి నిష్క్రమించినన్.

ఎన్నాళ్లో అయిపోయినట్టులుగ తో

    న్పించెన్ యుగాంతమ్ములే

చన్న ట్లుండు, నిరాశతో, అమితతృ

    ష్ణావహ్నితో దుఃఖపుం

బెన్నుం జూచుచు శూన్యమానసముతో

    దీర్ఘాతినిశ్వాస ని.

ష్పన్నాక్రోశాదకణాళితో దినము లో

జన్ బుత్తు నిరితిగాన్.

తల్లీ ! నీదుసుఖస్మృతుల్ మధురశ

బ్దజ్యోతి వెల్గింతు నం

చల్లం బోయెద నీరసం బయిన కా

వ్య మ్మొందు, దేహంబు కం

పిల్లం జేయు వడంకు, నుచ్చ్వమటల్

భీతిల్లుదున్ హా ! నము

ద్యల్లావణ్యమధుస్వరోద్గతులు నా

యందే విశ్రమించెదన్.

౨ శోకగీతి

అంబర భర్మహర్మ్య శిఖ
రాంతచరత్స్వప్నమధుమయామోఘనుగుం
భంబున కాంతికూటములు
ప్రజ్వరిల్లె; మనోజ్ఞానిలాంగనానే
గంబుల నాసుసుతుగని
శ్రావలయంబులు సుళ్లు తిరిగి చనా
క్షుం బయిపోయె జీవితపు
పాదతమోంతరశార్వరప్రసూతుల్!

ఈర్ఘురీవేగముల కెదు గేంద లేక
ఇంద్రియగ్రామ మెల్ల నస్వరించిపోయెను,
నివురు కప్పిన ట్లున్న యగ్నిని రగిల్చి
ఇంధనమ్ములు వేసెద నెవరవోయి!

శాంతరసాగాధునాశు
పారము లేఁడిన పిల్లగాడుపుల్,
మంతన మాడ నవ్యమధు
మాసరసాంకిసాంభక్స్యా
రంతను నన్ను, దిజ్ఞవహా
రక్తమహోలయాకాంతిమా స్తనే
శంతములందుఁ ద్రోసితివి
స్వప్నములేను మధుప్రవాహానుల్.

ఈ వైరాశ్యనిశాంధగహ్వరము లో
లింగచుట మహానాంఖునగ
తానమ్ముల్ నడచుండు, జీవితవిషా
దధ్వాంతసంచారితన్
ప్రాణమ్ముల్ వసివాడ్లు వాడినవి! ని
ర్భాగ్యంపై యున్నవా
గానంబే విన నెంత ముద్బటర! లో
కప్రబ్బకంఠ శ్రుతిన్.

*

నీవు దైవతమార్గ మొందితి వటంచు
నిన్ను స్మృతివీథులందు వర్ణింతు ననుము!
ఈ హృదయదీర్ఘమరుభూమి నేచి రగిలి
ప్రళయకాలాగ్ని పర్వతమ్ములు జ్వలించు!
మానవానంత జీవితమర్మ మెఱిగి
ఐహికానందలోల్యరహస్య మరసి
తల్లి! శూన్యమ్ము పడిన నీతనువుచాయ
నేప్పుచుందును జగములే ఏడ్చిపోవ.
నను నిహారంబునచ్చి అమ్మృతారాగము స్రవించు
జ్వాలలను బాసి నీవను బాల నిచ్చి
కన్నినాథులు బ్రతికించి కన్న చేగి
పదిన్నన్న నన్ను నెట్టుగ తేవ్వకుందు.

దిగ్దిగంతము లందందు పొరలివచ్చి
ఘోరకల్లోలములతోడ కొట్టుకొనెడు
జీవితమహాసముద్రపు భీషణాగ్ర
మది పొరలివచ్చి నాధను న్నపహరించె.

శైశవానందహేలికాస్వర్గమందు
అణఁగిపోయె సుఖస్మృతు లణఁగిపోయె,
మానసానందరాజహంసీనవీన
గమనరేఖలు కాలాన కట్టువడియె.

జన్మజన్మలనాఁటి వాత్సల్యలతలు
విరియఁబూచిన పూవులు పరువుమాసె,
ఐహికఋణానుబంధము లస్తమించి
అమృతధారలె కాలకూటాగ్ను లయినె.

*

ఎన్నిజన్మలనాఁటిదే ఈఋణంబు ?
తీర్చుకొనలేక యుండిన దీనసుతుఁ
గికుర వెట్టి, నిశీథిస్వప్నకథలోలె
పయన మైతివి వసంతాభ్రపథము పట్టి.

ఔర్ధ్వదైహికయానము నవధరించి
ఈ విషాదజీవితము త్యజించినావు !
కనులలోపల తిరుగు నీకరుణమూర్తి
కడచనిన దెట్లనంతలోకములు దాఁటి.

ఇంత అలసిన సంతసమో నంత గుండె
నమ్మ! ఈనాటి మాజీవితమ్మునందు
ఘోరవిషాదతమస్వినీమధ్యమందు
చెరడింప రావేమి! నోరారఁ బిల్వ.

శోకనైదాఘతప్తమై స్రుక్కి, స్రుక్కి
చితికిపోయినవీనిజీవితసుమమ్ము
భావిజన్మపరంపరాగ్రథనమందు
సేరు పూజాప్రసూనమై నెగడుఁగాత!

భౌతికజగత్తులోని సంబంధములను
కలిపివేసితి నే చితానలములోన,
నాహృదయవీచికావిషానలసహస్ర
శిఖలతోడ భగ్నమగునె జీర్ణతనువు.

శ్యామధూమాగ్రసర్పకసక్తసక్తి
కలసిపోయె నీభౌతికవిలసనమ్ము!
భస్మమైయున్నవహ్నిగర్భంబులోన
భస్మసాత్కృత మయ్యె హార్దస్మితమ్ము.

జోల పాడినశర్వరీబాలమొడిని
సృష్టి పరవశ యగుచు నిద్రించుచుండె,
విడిపోవనిదుఃఖమే తోడుగాఁగ
మేలుకొంటిని నాతల్లి! జోల పాడు!

*

3. శ్రావణాభ్రములు

అంతలోన మాతల్లి జన్మాంతరాళ
స్మృతిపథంబున వచ్చి నిల్చెను సహస్ర
కాళరాత్రివిషాదాంగనములు మూగి
ముసురుకొనివచ్చె నవి నయనముల క్రమ్మి నన్ను.

ఆ యగమ్యనిశీథరహస్యసీమ
హైమవతకందరాగ్ర గౌరీమతల్లి
పాదములకడ నున్న నిస్స్పందమూర్తి,
కన్నుగవపైని నాకు సాక్షాత్కరించె.

ఆ కరాళకజ్జలజలదాంత రాత్రి
భయద మైన తమస్సులో నయన యుగ్మ
చంచల మైన నిప్రభాశంప వెలిగి
మన్మదశ్రువర్షాంబువుల్ మల్లడించె.

బాహిర మ్మైన ఈవిశ్వభాగమందు
మామకీనాంతరాళమ్ము మధ్యమందు
ఏకరీతిగా ప్రావృడుత్సేక మొదవె
తల్లి! నాశరీరోష్ణమ్ము చల్లబడియె!

మరల వచ్చెను శ్రావణమాసలక్ష్మి
తొలఁకె దిక్తటులందు మాధుర్యవృష్టి,

సింహాద్రినాథాగ్రమందిరమునందు
తాండవించను చిన్మల్లి తామాల్లి!

భూమిశంగత సౌదామినీమనోజ్ఞ
మధురమూర్తులు శ్రావణమాసవేళ
శాంకరీపదాబ్జపూజాప్రసాద
ములు గ్రహించి పుణ్యాంగనల్ వెలిఁగినారు.

దివ్యమాహేశ్వరీపదార్తికమునందు
మోడ్పుకనుదోయితోడుత మోకరిల్లి
వినతులొసఁగెడుమాయమ్మ - కనఁబడదట!
చర్మచక్షుస్సు లక్ష్యవిశ్వమునయందు.

౪ పాథేయము

ఆ మహాశివరాత్రిసంధ్యావసాన
కాలనాథరణన్మంజుకంకణములు
రాజతాద్రిగుహాకందరములలోన
శైవదివ్యప్రసాదముల్ సంతరించె.

ఆ యనంతసాగరసంగమాభిలాషి
నిర్మలపయస్వి కృష్ణవేణీమతల్లి
ఆ యనంతసౌందర్యము నరయఁబోవు
నిన్ను స్నాత్రిఁ గాపించు పున్నములు పండ.

నాఁడు ప్రేమోఁగిన మధురసంధ్యాప్రీణించి
దివ్యవీథుల నీకు పాథేయ మిచ్చె,
అలసబుద్ధులపాథేయ మాదరించి
ఇన్ని కరుణాంబువులు ప్రసాదించు తల్లి!

నాయనా రమ్ము-అని నీవు నన్నుఁ బిలిచి
నట్టు లున్నదే-మననిశాంతమ్ముసందా
నిదుర పట్టనినాకంటియెదుట నిలుచు
తల్లి! కన్నీటిధార పాద్యమ్ము నిత్తు!

అలసిపోతివి మందబుద్ధులను జేరి
కలసిపోతివి యామినీగర్భమందు,

ఈ యనంతనిర్వాణరాహస్యశయ్యా
విశ్రమింపుము! నాతల్లి! విశ్రమించు.

ఎన్నినా ళ్లాయె నమ్మ! నీ యీ శరీర
మును హరించి, యుగమ్ములే యంతరించి
నట్టి లున్నవి, దుఃఖేంధనములుమాత్ర
మెప్పుడు సముస్ఫులింగమ్ములై జ్వలించు.

ఎక్కడికి పోతివే తల్లి-ఇన్నినాళ్లు
ఎక్కడో వస్తు వనియె స్మరించుచుంటి,
ప్రతినిమిషమందు నీదగు వ్యాతికథను
ఇది యబద్ధమేమో యనియే తలంతు.

ఈ యనంతావధికి నంత మెక్కడమ్మ!
నీకు నాకు మధ్యంగల్టి నిశ్చలాబ్ధి
పారమున తీర మెచట చేకూరు తల్లి!

అన్నియును పోయినవి-ఆశ లొంపు కొన్న
నోసంబులు పిన్న ప్రతిఘటంబులు-బుసబుస
పొంగిపోవును రక్తతరంగధార
అమ్మ! కన్నబిడ్డోయడ నాదుకొనుము!

ప్రజననమందో దురదృష్ట మేచి వచ్చి
తల్లి లేనిబిడ్డం జేసి వెళ్లిపోవు,
సహస్రఘాతములు నేయి లతులును వచ్చి
హృదయపటముల నిన్ను మాయింపలేదు!

౫౭. వినాయక చవితికి

ఇది నవోత్సవస్వామి సంప్రాప్తకాలమేల
హృదయకందళమ్ము దుర్భగ్నమగుచు
శాంకరీదేవి మధుర వాత్సల్యమూర్తి
మతఁడు నేఁ జేసినాఁడు గణపతిపూజను.

పూఁబోఁడి రాల్చి చివురాకుఁ బోఁడిఁగను
కలికి తనపుత్రు నమ్ముగ వన్నెలు కుదిసి
పత్రిఁ బ్రోగుచేసి శిశుభావ మగచి
మఱచిపోతి నమస్కృతిమంత్రసూక్తి.

ఏమఱచిపోయియున్న పూజామహత్త్వ
నాహృదయమంత పూచె నానందసుమనముఁ
గడచియున్న సుఖస్వప్నకలన దలఁచి
ఇన్ని యప్రసాదములందును మేలుకొందు.

ఏమనోజ్ఞత పూఁదివసీమలోని
శాంకరీదేవి దివ్యపూజ లొసఁగించి
ఎచట నుంటివో! మాయమ్మ ఈవిషాద
దుఃఖములతోడ నిచట నే దూఁగుచుంటి !

నిరుడు గణపతి మనయింటి కరుగుదెంచి
తల్లి! నీకృపామధురహస్తమునుండి

ఇన్ని మాదక ఫలములను భుజించినాడు
చిరకాలముగా మాకు తేలు కాటేస్తు చిచ్చి.

నన్ను మా కింక ప్రతీకయున్నా వటుగుడు
తలంచ పాపము! ఈమునిమాన్యమనుమడు,
మన కుటీరకవాటము నెనసివచ్చి
తలుపు తీయు మటంచును తట్టినాడు.

౬ ఉగాది

నీదు వాత్సల్యమధువు చిందించుకొన్న
ప్రతియుగాదికి నీకర్పితమ్ము లైన
వేపపూతలు తినుచు జీవితసుఖములు
అణఁగిపోయె నగాధస్మృత్యంతరమున.
కొలఁది చేదైన వేపపూఁతలు నోనంగ
తినఁగలము గాని ఘనఘనాంతికమ్ములైన
తావకవియోగబహిరంతరాన్వితమగు
నీవిషరసమ్ము నెట్లు భుజింతు తల్లి !

*

ఆ విశాలసముద్రరోధోంతరమున
ఇసుకపడకలయందు చిహ్నితమ్ములైన
అడుగుజాడలు వీచికాభ్యంతరమున
కలసిపోవును కాఁబోలు తెలియుచుండె.

ప్రతితరంగనర్తనములో పడి నశించి
వెనుకటిమనోజ్ఞగీతులు మునిఁగిపోవు
ఈ విపర్యయజీవనభావగతికి
ఊట యైపోయె వేఁడికన్నీటిధార !

మఱల కనుపింపఁబోదు కావలయు నవ్యత
వాహినులపుట్టినిల్లు, జీవనపుటాశ

మా ఉపాస్యదైవతము, మాతృదేవి
నిరవధిక మైన కాలమందిరమునుమాలోన !

మాహృదయవీథి మండుగ్రీష్మము శమింప
తల్లి ! పావిత్ర్యరాశి నీతనువులోని
ఎముకలనుబట్టి సానరాయిడిని గంధ
మరగదీసి, మాక్షుద్రదేహాల పూసి

నీ సుఖోద్యానమధురమందిరములందుఁ
బడి విలసించు మావంటి బడుగువాండ్ర
కనికరించి, క్షీరాంభోధికనదనూన
లోలవీచిడోలికల నుయ్యాల లూఁపి,

సప్తసాగరవలితవిశ్వప్రవృత్తి
నెఱుఁగ కొక్కశయ్యాడోలయే జగంబు
గాఁగ, నాఁడుదినమ్ములు గడుచునాఁడు
నీ యమృతమూర్తి నొక్కటే నే నెఱుఁగుదు.

ఆ యనంత తారాపథ మ్మావరించి
రాజ్యమేలేసుధాంశునార్ద్రింపుగీతి
భువిని నాహ్వాన మొనరించుపూఁటయందు
నీవు నాకు తోడైతివి నిత్యమూర్తి !

ఈ మహావిశ్వజలధిలో నేచి వచ్చి
పొంగి పొరలుతరంగాలపోటులందు
నాదునావ చలింపకుండఁగ నమర్చి
పాటిపోయినయొకకర్ణధారి వమ్మ !

౭ పూజ

నాజననకారణంబవు, నా హృదయ
పీఠికాంతరనిలయవు పతికినావు,
అమృతమాధుర్యమునను సంతసమ్మునను కృ
పానిధీ! మాతృదేవి! యిదే నమస్సు!

నీ దయాదృష్టి నిన్న నా క్లిష్టరీతి
భయదములు వ్యాధులను దాటి బ్రతికినాను,
సతతమును తావకీనదృక్సుమునఁ గూర్చ
శోభలం బ్రాపుటయె నాకు సౌభాగ్యంబు.

చివురుప్రాయమ్మునాఁడు నా చిఱునగవులఁగ
నీదు ప్రేమామృతమ్ము; నా నేఁడులింట
నీసమస్తము నేనె యంచు భావించి
మఱచితివిగాద నీశరీరమునందుఁగను !

ఆ జగత్కర్తకున్న నీయమ్మపాద
నీరజములు పునఃస్మరణీయము లగు
నాకుఁ గావున హృదయవిన్యస్తభావ
కుసుమములఁ బూజ సేయుదుఁ గొనఁగదమ్మ!

రాత్రి!

౧

ఈ మహోదుఃఖనినిదవాహినులలోన
సాంతమ్ము పోంగోరి యుచటికో అరిగినాను,
అచ్చటయుంగూడ దుఃఖంపుటగ్నికీల
జాజ్వల్యధారాసహస్రము లంపహాల్లె.

పంచభూతములన్ నను జూచి పలిసహాస
ములికినవి కాని యూఱడం బలుకలేదు,
అబ్ధిగర్భబాడబముహుతాయుతాగ్ని
అంతకంతకు జృంభించి రంతులాడ.

౨

మాగ్స్రహాంబున కేగితి, మధురసాంద్రి
స్మృతి కంఠస్వనాంచలాధీనపణితి,
'ఏమిరా! నాయనా!' యని యింత కాని
ప్రేమ మాయమ్మ పలిచె సుధామృదూక్తి.

అపుడు నా దేహమా! మందనార్ద్రపంక
లేపనోజ్జ్వలశీతలస్నానితంబు!
అపుడు నేనా! జగచ్ఛ్యామానశమనోజ్ఞ
శాశ్వమంథరహాససౌందర్యనిధిని!

ఫలశ్రుతి

౧

నేను తొలిసారి విశ్వమందిరములోన
నడుగుపెట్టితి మధురరసార్ద్రగీతి
నాఁటినుండి పరస్పరానందనాట్య
దివ్యలీలల యుగములు తిరిగిపోయె.

౨

హృదయనాళమునుండి స్రవించివచ్చు
ప్రతికదుష్ణరక్తకణమ్ము భావమయ్యె,
అది జ్వలించినయంత నాయార్ద్రకంఠ
నిర్గతము లయ్యె పాలమున్నీటియలలు.

౩

ఈ హృదయరక్త మెల్ల స్రవించిపోయి
నేను శాశ్వతమూర్తినై నిలుచునపుడు,
గడచిపోయిన నాజన్మగాథ లెల్ల
ఆ మధురగీతి లోకుల కందఁజేయు!

*

స్వస్తి

అదిగో, నా మాకరందరాహస్యగర్భ
తరుణవాసంతకాలమాధురులు పూచె,
అదిగో, నా మల్లికానికుంజాంతరాళ
ఘనదనూనమాధుర్యవాసనలు తోఁచె!

పోవుదము రండు! మాధవపూజకొఱకు
పోవుదము రండు! హృదయము పూచుకొఱకు.
అదిగో నకుతోభయంబు, సాంధ్యప్రణీత
రాగరక్తిమలందు పారాణి మనకు,

మధురిమం బైనకల్యాణమంటపమున
లోకమునకు లగ్నంబు లల్లుకొని రండు!
పోవుదము రండు! మాధవపూజకొఱకు
పోవుదము రండు! హృదయము పూచుకొఱకు.

ఆంధ్రపత్రికా కార్యాలయమునందు దొరకు

ఇతర గ్రంథములు

శతకకవుల చరిత్ర	1	4	0
భగవద్గీతలు సంస్కృతము (తెనుగులిపి)			
నాల్గుసంపుటములు. సంపుటము 1-కి	1	8	0
ఆరోగ్యసాధనము 0 4 0 మతోద్ధారకుడు	0	12	0
శ్రీరామవిజయము	0	4	0
నవచోళచరిత్రము 0 12 0 మల్లికాంబ	0	4	0
సకలనీతిసమ్మతము	1	8	0
మనశ్శరీరములపై పరిసరముల ప్రభావము	1	0	0
సత్యవత్యుపాఖ్యానము	1	0	0
చంపూభాగవతము	0	10	0
వైదికవాఙ్మయచరిత్రము	2	8	0
ఆత్మజిజ్ఞాసాసంఘము	0	4	0
మానవసత్వములు	0	4	0
ని[illegible] భారతము 0 5 0 అడవిపువ్వులు	1	0	0
శ్రీసోమశైలేశ్వరీయము	1	4	0
మొగిలిపాటలు 1 0 0 శ్యామసుందరము	0	4	0
జాతకఫలమణిమంజరి (మొదటిభాగము)	1	8	0
ఐశ్వర్యచింతామణి	0	6	0
శ్రీమహర్షి నిఘంటిత యోగశాస్త్రము	2	8	0

ఆంధ్రపత్రికా కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 212, మద్రాసు.

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము

మొదటి సంపుటము (రెండవ ముద్రణము)

సంపుటము వెల రూ. ౧౦-౦-౦.

ప్రవేశరుసుము రూ. ౧-౦-౦. ము. రూ. ౧౧-౦-౦.

ప్రతిసంపుటమున ౭౦౦ పుట లుండును. సంపుటము వెల పదిరూపాయలు.

డెమ్మి నాలుగుపుటల సైజున ౭౦౦ పుటలు, స్మూత్తైన కాగితము, బంగారు రేకు చక్కదనపు అచ్చుకట్టు, పేరు ముద లయినవి కల చక్కని స్వదేశపు తోలుబైండు.

ఇందు, 'అ' నుండి 'అధ్వర్యము' వఱకు గల నాలుగు వందల పదములకు సంబంధించిన విషయములు చక్కగా వివరింపబడినవి. అందముగ ముద్రితము లయిన రంగుల బొమ్మలు ఎనిమిది, సాదాబొమ్మలు ౧౨౫ ఉన్నవి.

తపాలు వ్యయము ఒకటిన్నర రూపాయ, రైలుద్వారా అయిన, ఖర్చు దూరమునుబట్టి ఎక్కువను, తగ్గను వచ్చును. ౧౧-౮-౦ మణిఆర్డరుద్వారా పంపినవారికి పుస్తకము రిజస్టరు తపాలు ద్వారా పంపబడును. వి. పి. గా పంపగోరువారు అయిదు రూపాయలు అడ్వాన్సు పంపవలెను. చిరునామా (అడ్రెసు) స్పష్టముగా వ్రాయవలెను. రైలుద్వారా పంపగోరువారు తమగ్రామమునకు దగ్గరనుండు స్టేషన్ పేరు తెలుపవలెను.

మేనేజరు :—

ఆంధ్ర విజ్ఞానసర్వస్వ కార్యాలయము,

నెం. 2, తంబుసెట్టి వీధి, మదరాసు.